కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 308 విశాఖపట్నం, 27 సెప్టెంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు బ్రేక్: జీవీఎల్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడిప్పుడే జరగదు. ప్రస్తుతం ఈ అంశం నిశ్చలస్థితి లో ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభసాటిగా నడిపించాలి అనేది మా ప్రయత్నం. విశాఖ స్టీల్ ప్లాంట్ అన్ని అంశాలను పార్లమెంట్ లో ప్రశ్నలుగా అడిగాను. స్టీల్ ప్లాంట్ కు అవసరం అయ్యే ఐరన్ ఓర్ కోసం గత ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోలేదు? విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఒక గాడిన పెట్టడానికి మా ప్రభుత్వం చేస్తుంది. ప్లాంట్ ను యాజమాన్యం పట్టించుకోలేదు..స్టీల్ ప్లాంట్ లాభాల లో ఉన్నది వాస్తవం కాదు. గతంలో ఎన్నో తప్పిదాలు జరిగాయి..మోదీ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఒక గాడిలో పెడతాం. స్టీల్ ప్లాంట్ సమస్య త్వరలోనే ప్రధాని దృష్టి కి తీసుకు వెళతాను.

స్టీల్ ప్లాంట్ 30 వేల ఉద్యోగస్తులకు మాత్రమేకాదు.. ఇది ప్రజల ఆస్తి. రాయబరేలి ప్లాంట్ ను ఆర్ ఐ ఎన్ ఎల్ కు అప్పగించే యోచన లో ఉన్నాము. అసలు రాయబరెలి లో ఎందుకు స్టీల్ ప్లాంట్ పెట్టారు. సోనియా మెప్పు కోసమా..చెప్పాలి. స్టీల్ ప్లాంట్ ను అభివృద్ధి పరిచే అన్ని ప్రక్రియలు కేంద్రం చేస్తోంది. రోజుకు మూడు ర్యాకులు బొగ్గు ను ఎస్ ఎమ్ డి సి నుంచి విశాఖ స్టీల్ కు అందిస్తోంది.

దాదాపు గా 15 ఏళ్లుగా వారణాసికి రైలు నడపాలన్న డిమాండ్ వుంది. పార్లమెంట్‌లో

(మిగతా 3లో)

## జ్యువెలరీ షోరూంలో ఏకంగా రూ.25 కోట్ల నగలు ఎత్తుకెళ్లిన దొంగలు



దేశ రాజధాని ఢిల్లీలో భారీ దోపిడీ జరిగింది. నగల దుకాణంలో బీభత్సం సృష్టించిన దుండగులు రూ.20 నుంచి 25 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో పరారయ్యారు. దక్షిణ ఢిల్లీలోని జంగ్‌పూర్ సమీపం భోగాల్ ప్రాంతంలో ఉన్న ఉమ్రావ్ జ్యూయలరీ దుకాణంలో జరిగింది ఈ భారీ చోరీ. ఉమ్రావ్ జ్యువెలర్స్‌లో కోట్లాది రూపాయల దోపిడీ జరగడం దేశ రాజధానిని షేక్ చేసింది. సీసీటీవీలతో పాటు పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ ఈ భారీ దోపిడీ జరగటం పట్ల వ్యాపారులతో పాటు స్థానికుల్లోనూ ఆశ్చర్యం కలిగిస్తోంది.

భారీ దోపిడీకి పక్కా ప్లాన్‌తో దిగిన దొంగల ముఠా ముందుగా జ్యువెలరీ షాపు సీసీటీవీలను డిస్‌కనెక్ట్ చేసింది. ఆపై టెర్రస్ నుండి 4 అంతస్తుల భవనంలో ఉన్న ఈ నగల దుకాణంలోకి ప్రవేశించారు.. తర్వాత మెట్లు దిగి గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు.. అక్కడ ఓ జ్యువెలరీ షాపు స్ట్రాంగ్ రూం ఉందని వారు ముందుగానే తెలుసుకున్నారు. ఆ తర్వాత స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు దాని గోడకు పెద్ద కన్నం వేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన కోట్లాది రూపాయల

(మిగతా 3లో)

## 10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పనే రోజ్ గార్ మేళాల లక్ష్యం

### కేంద్ర మంత్రి నారాయణ స్వామీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ దేశం విశేష అభివృద్ధి సాధిస్తుందనీ కేంద్ర సాంఘిక న్యాయం,సాధికారతశాఖ సహాయ మంత్రి నారాయణ స్వామీ అన్నారు. విశాఖ లోని కైలాస పురం లో గల సాగర మాల కన్వెన్షన్ సెంటర్ లో మంగళ వారం జరిగిన 9 వ రోజ్ గార్ మేళా ను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా 51 వేల మందికి పై గా 45 ప్రాంతాల్లో నియామక పత్రాలు అందజేస్తున్నారు.

దేశంలో మూడో అతి పెద్ద విభాగం తపాలా శాఖ అన్నారు. చంద్రయాన్ విజయవంతం తో ప్రపంచ దేశాలు భారత్ దేశం వైపు చూస్తున్నాయి అన్నారు. ఇది ఇంజనీర్లు, శాస్త్ర వేత్తలు విజయంగా అభివర్ణించారు. ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలవాలి అని ఆకాంక్షించారు.

(మిగతా 3లో)



## జి 20 సదస్సులో పాల్గొన్న ఏయూ విద్యార్థులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశరాజధాని న్యూ ఢిల్లీలో జరుగుతున్న జి 20 యూనివర్సిటీ కనెక్ట్ ఫినాలే కార్యక్రమంలో ఏయూ నుంచి 22 మంది విద్యార్థులతో కూడిన బృందం పాల్గొంది. ప్రగతి మైదాన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరంతా భాగస్వాములయ్యారు. ఏయూ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.వీర్రాజుతో కూడిన విద్యార్థుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏయూ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

## జీవీఎల్ సాధించిన మరో విజయం

### విశాఖ నుండి వారణాసికి రైలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బిజెపి రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావుగారి అలుపెరగని ప్రయత్నాల ఫలితంగా ఎట్టకేలకు కాశీకి రైలు సౌకర్యం కావాలన్న విశాఖపట్నం, ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నం నెరవేరింది. రైల్వే బోర్డు విశాఖపట్నం మరియు వారణాసి మధ్య నడిచే డైరెక్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రకటించింది.

విశాఖపట్నం ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు మరియు విశాఖపట్నంలో స్థిరపడిన దాదాపు లక్ష మంది పుర్వంచల్ వాసులు తరచుగా వారణాసికి ప్రయాణిస్తుంటారు. ఈ నేపథ్యంలో వారందరూ దశాబ్దాలుగా కోరుతున్న విశాఖపట్నం మరియు వారణాసి మధ్య నేరుగా ప్రయాణించే రైలు కోరిక చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది.

ఎంపీ జీవీఎల్ యొక్క కృషి మరియు కోరిక మేరకు తెలుగు ప్రజల కాశీ ప్రయాణ సౌకర్యార్థం గంగా పుష్కరాల ప్రారంభానికి ముందు విశాఖపట్నం/ విజయవాడ, తిరుపతి నుంచి వారణాసికి ప్రత్యేక వేసవి రైళ్లను ప్రత్యేకంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి మరియు రైల్వే బోర్డు అంధ్రప్రదేశ్ కు కేటాయించడం జరిగింది.గంగా పుష్కరాల అధ్యంతం అవి తెలుగు ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలో విశాఖపట్నం, వారణాసి నుంచి నేరుగా నడిచే రైలును మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ జీవీఎల్ ఇటీవల రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి కోరడం జరిగింది. అంతేకాక ఈ విషయాన్ని సమావేశాల సందర్భంగా ప్రత్యేక ప్రస్తావన రూపంలో పార్లమెంటులో కూడా జీవీఎల్ ప్రస్తావించారు.

రెండు నెలల క్రితం రాజ్యసభ నుండి ఈస్ట్‌కోస్ట్ జోన్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ (జెడ్ఆర్‌యుసిసి) సభ్యుడిగా నియమితులైన వెంటనే ఎంపి జీవీఎల్ ఈ నెల సెప్టెంబరు 7న విశాఖపట్నం నుంచి కాశీ ప్రయాణికుల కొరకు అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఈ విషయాన్ని రైల్వేఉన్నతాధికారుల వద్ద లేవనెత్తారు.



ఈ నేపథ్యంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు కోరిక మేరకు రైల్వే శాఖ మంత్రి వెంటనే రైల్వేబోర్డుకు సానుకూలంగా సిఫార్సు చేయడంతో జీవీఎల్ ప్రతిపాదనకు రైల్వేబోర్డు వెంటనే ఆమోదం తెలిపింది.

తెలుగువారికి మరియు హిందువులకు జీవితకాల స్వప్నమైన కాశీ క్షేత్ర ప్రయాణాన్ని విశాఖపట్నం మరియు ఉత్తరాంధ్ర వాసులకు ఇకపై అత్యంత సులభతరం

(మిగతా 3లో)

## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ఏ14గా నారా లోకేష్



ఏపీలో ఇప్పుడు కేసులు, అరెస్టుల పర్వం నడుస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నారా లోకేష్ పేరు హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ 14గా నారా లోకేష్ పేరును చేర్చింది సీఐడీ. ఏసీబీ కోర్టులో లోకేష్ పేరును మెన్షన్ చేస్తూ సీఐడీ మెమో దాఖలు చేసింది. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ స్కామ్‌లో ఇప్పటికే చంద్రబాబుపై కేసు నమోదు చేసింది సీఐడీ.. ఇప్పుడు నారా లోకేష్ పేరును కూడా చేర్చడం సంచలనంగా మారింది. ఇక ఈ కేసులో మాజీ మంత్రి నారాయణతో పాటు మరికొందరిపైనా అభియోగాలు ఉన్నాయి. వరుస కేసులతో టీడీపీ ఉక్కిరిబిక్కిరి అయిపోతుంది. మరి తదుపరి అరెస్ట్ నారా లోకేష్ దేనా అనేది చర్చనీయాంశంగా మారింది.

**చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా..** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరఫున న్యాయవాదులు బెయిల్ పిటిషన్ వేయగా.. ఈ కేసులో ఇంకా విచారించాల్సిన అవసరం ఉందని, బాబును తమ కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ తరఫున న్యాయవాదులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణను రేపటికి వాయిదా వేసింది ఏసీబీ కోర్టు. కస్టడీ పిటిషన్‌పై చంద్రబాబు లాయర్లు కౌంటర్ దాఖలు చేయగా.. దానిపై విచారణ బుధవారమే చేపడతామని

(మిగతా 3లో)

## 'ఆధార్'పై మూడీస్ సంచలన ఆరోపణలు.. గట్టిగా బదులిచ్చిన కేంద్రం




**ఢిల్లీ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎలాంటి సేవలు పొందాలన్నా ఇప్పుడు ఆధార్ తప్పనిసరి. ఈ ఆధార్‌పై ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ సంచలన ఆరోపణలు చేసింది. ఆధార్ వల్ల గోప్యత, భద్రతా ముప్పు పొంచి ఉందని, అన్ని వేళలా దాన్ని ఉపయోగించడం విశ్వసనీయం కాదని ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను కేంద్రం గట్టిగా తిప్పికొట్టింది. అవన్నీ నిరాధారమని కొట్టిపారేసింది.

**మూడీస్ ఆరోపణలేంటీ..?**

ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఐడీ ప్రొగ్రామ్ 'ఆధార్' అని పేర్కొన్న మూడీస్.. దీనిపై తాజాగా 'డీసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ అండ్ డిజిటల్ అసెట్స్' పేరుతో ఓ నివేదిక విడుదల చేసింది. ఆధార్ వినియోగం వల్ల భద్రతాపరమైన సమస్యలు ఏర్పడే అవకాశముందని ఆ నివేదికలో ఆరోపించింది. "అట్టడుగు వర్గాలను ఏకీకృతం చేయడంతో పాటు సంక్షేమ ప్రయోజనాలను చిట్టచివరి వ్యక్తికి విస్తరించడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఈ ఆధార్‌ను తీసుకొచ్చింది. చాలా పథకాలకు దీన్ని తప్పనిసరి చేశారు. అయితే దీనివల్ల తరచూ సేవల తిరస్కరణ వంటివి జరుగుతున్నాయి. బయోమెట్రిక్ సరిగా రాక చాలా మందికి సేవలు అందడం లేదు. ముఖ్యంగా అత్యంత వేడి, తేమ వాతావరణంలో పనిచేసే కార్మికులు ఆధార్‌ను వినియోగించడం అంత విశ్వసనీయమైనది కాదు" అని మూడీస్ పేర్కొంది. ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే చెల్లింపులకు కేంద్రం ఆధార్‌ను తప్పనిసరి చేయడాన్ని ప్రస్తావిస్తూ మూడీస్ ఈ వ్యాఖ్యలు చేసింది.

అంతేగాక, పౌరుల సున్నితమైన సమాచారం కలిగి ఉన్న ఆధార్ వల్ల.. డేటా ఉల్లంఘనల ముప్పు పొంచి ఉందని మూడీస్ ఆరోపించింది. "కేంద్రీకృత వ్యవస్థలో బ్యాంకింగ్ అవసరాలు, సామాజిక మాధ్యమాలు, ప్రభుత్వ సంక్షేమాలు ఇలా అన్నింటికి ఒకే గుర్తింపు కార్డును వినియోగిస్తున్నారు. దీని వల్ల యూజర్ల వ్యక్తిగత డేటా ఇతరుల

(మిగతా 3లో)

## 80 జడ్జీల నియామకాల విషయంలో కేంద్రంపై సుప్రీం సీరియస్



దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టులు గత 10 నెలలుగా 80 మంది జడ్జీల బదిలీలు, నియామకాల కోసం కొలీజియంకు పంపిన సిఫార్సుల్ని కేంద్రం తొక్కిపెట్టడంపై ఇవాళ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టుల సిఫార్సుల్ని కొలీజియంకు పంపకుండా ఎందుకు అడ్డుకున్నారంటూ కేంద్రంపై సుప్రీం మండిపడింది. ఈ వ్యవహారంలో కేంద్రం రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని అటార్నీ జనరల్ కు ఆదేశాలు ఇచ్చింది.

హైకోర్టులు సిఫార్సు చేసిన జడ్జీల పేర్లను కొలీజియంకు పంపకుండా కేంద్రం జాప్యం చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఇవాళ జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. హైకోర్టు నుండి 80 మంది పేర్లు 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. అంటే ఇందులో కేవలం ప్రాథమిక ప్రక్రియ మాత్రమే జరిగింది. కొలీజియం నిర్ణయం తీసుకునేలా మీ అభిప్రాయం తెలుసుకోవాలంటూ జస్టిస్ కౌల్ కేంద్రాన్ని ఉద్దేశించి అన్నారు.

ఇందులో 26 మంది న్యాయమూర్తుల బదిలీలు, ఓ సున్నితమైన హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి నియామకం పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు సిఫార్సు చేసిన తర్వాత కొలీజియంకు అందని పేర్లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో తమ వద్ద సమాచారం ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కౌల్ తెలిపారు. దీనిపై స్పందించేందుకు అటార్నీ జనరల్ ఆర్ వెంకట్రమణి వారం గడువు కోరారు. దీంతో బెంచ్ ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అలాగే కేంద్రం వాదనతో

(మిగతా 3లో)

విశాఖ సమాచారమ్

బుధవారం 27-09-2023

# ప్రగతిపై విద్వేషం

కొంతమంది వ్యక్తులకు ఒక స్వభావం ఉంటుంది. వారు ఏ విషయాన్ని ఒక పట్టాన ఒప్పుకోరు. ఏమి చెప్పినా వారి నోటినుండి వ్యతిరేక సందేశమే వస్తుంది. వారి గురించి మంచి చెబుతున్నా కూడా దానిని కూడా ఆమోదించలేని అమాయకపు వ్యతిరేక ధోరణి వారిలో నరనరాన జీర్ణించుకుపోయి ఉంటుంది. ముందు ఒకలాగా, తరువాత మరొకలాగా మాట్లాడడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ఇలాంటి ఛండాలపు ప్రవర్తనగల వ్యక్తులను మీడియా మరీ వెర్రితనంతో పైకెత్తుతుంది. వారికి సమాజంలో అనవసరపు ప్రచారం కల్పిస్తుంది. ఈ ప్రచారం ప్రజలలో తప్పుడు సంకేతాలు ఇస్తుందనే జ్ఞానం అలాంటి మీడియాకు అస్సలు ఉండదు. మీడియాలో కూడా ఇలాంటి పిచ్చి ధోరణులు కొన్ని నిరంతరం చూస్తూ ఉంటాం. వీరిలో తృప్తి ఏ కోసానా కనబడదు. మంచిని కూడా చెడుగా చూడడం, అనవసరపు రంధ్రాన్వేషణ చేయడం వీరి ప్రవృత్తి. మిగిలిన వారంతా అనుకూల దృక్పథంతో చూస్తుంటే వీరు మాత్రం వ్యతిరేక ధోరణిని తమ మీడియా ద్వారా ప్రదర్శిస్తారు.

దేశంలో మహిళలకు రాజకీయాలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది సుమారు 30 ఏళ్ల నుండి వస్తున్న కోరిక. అనేక కారణాలుగా ఇది నిన్నటి వరకు అమలుకు నోచుకోలేదు. మహిళలు రాజకీయాలలో రాణించాలంటే వారికి తగినంత పరిజ్ఞానం, నిర్ణయాధికారం, విద్య, వగైరాలు ఉండాలని, అవి లేకపోతే వారు రాజకీయ అధికారాన్ని సరిగా వినియోగించలేరని, తప్పుడు సలహాలు విని, తప్పులు చేస్తే ప్రజలు ఇబ్బంది పడతారని గతంలో కొందరు రాజకీయ పెద్దలు వ్యాఖ్యానించారు. అందుకు తగినట్లుగానే రాజకీయ రిజర్వేషన్లతో పదవులలోకి వచ్చిన మహిళలను వారి భర్తగాని, తండ్రిగాని, సోదరుడు గాని అంటిపెట్టుకొని ఉండి దాదాపుగా వారే పెత్తనం చెలాయించేవారు. కొన్ని బలహీనవర్గాల రాజకీయ కోటాలకు కూడా ఇలాంటి ఇబ్బందే గతంలో ఉండేది. నిరక్షరాస్యత కారణంగా కొన్ని వర్గాల ప్రజలు అమాయకంగా ఉంటే వారి యజమానులు (కామందులు) వీరిని ఎన్నికలలో ముందు పెట్టి, గెలిపించి ఆనక వారిని వేలిముద్రకు మాత్రమే వినియోగించేవారు. అలాంటి రాజకీయ ప్రతినిధులు తమంతతాముగా అధికార కుర్చీలో కూడా కూర్చోడానికి అవకాశం ఉండేది కాదు.

ఇప్పుడు మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం చాలామందికి ఆశనిపాతంగా తగిలింది. శాశ్వతంగా పదవులను ఏలుతున్న చాలామంది మగవారికి మహిళా రిజర్వేషన్ ఫలితంగా సీట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఎండపొడ ఎరుగని వారి కుటుంబ సభ్యులను ఇప్పుడు కొత్తగా రాజకీయాలలోకి తీసుకురావాలనే భావన వారికి గొంతులో పచ్చివెలక్కాయ మాదిరిగా బిగుసుకుపోయింది. తమవారికి సీటు ఇవ్వలేరు. మరొకరికి ఇస్తే సహించలేరు. ఇటువంటి రాజకీయ స్వార్థపరులు ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుపై పెదవులు విరుస్తూ నుదురు చిట్లిస్తూ తమ అసంతృప్తిని మీడియా ద్వారా సన్నాయి నొక్కులు నొక్కుతూ ప్రదర్శిస్తున్నారు. వీరి అంతర్గత దుర్బుద్ధి ఈ సందర్భంగా బయట పడుతుండగా దీనిపై మరింత దీర్ఘమైన పీకుడు పీకుతున్నారు. మహిళలలో ఓబీసీ, బీసీ, ఇతరత్రా కుల ప్రాతిపదిక కోటాలు కూడా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ ఇంకా అమలులో ఉన్న అనేకరకాల రిజర్వేషన్లపై ఇప్పటివరకు ఎటువంటి పరిశోధనలు జరగలేదు. రిజర్వేషన్ల ఫలితాలపై ప్రైవేటు సంస్థలుగాని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు గాని ఎటువంటి నివేదికలు తయారు చేయలేదు. రాజకీయ రిజర్వేషన్లు పురోగతికి ఎంతవరకు అవకాశం కల్పించాయో, ఆయా సామాజికవర్గాలు, మహిళలు రాజకీయ రిజర్వేషన్లను ఏ విధంగా సద్వినియోగం చేసుకోగలిగారో, ఎంతటి ప్రగతి సాధించారో ఎటువంటి అధికారిక ప్రకటనలు లేవు.

నిరంతరాయంగా కొనసాగుతున్న రిజర్వేషన్ల ఫలితాలను సమీక్షించి, వారికి తర్ఫీదును పెంచి అంబేద్కర్ మహాశయుడు నిర్వచించిన ప్రోత్సాహాన్ని సాధికారత రూపంలో వ్యవస్థీకరించాలి. అవకాశం కల్పిస్తే భారతీయులు ఎలాంటి లక్ష్యాలనైనా సాధించగలరని, సామాజిక ప్రగతికి దోహదపడగలరని నిరూపించాలి. చీమలుపెట్టిన పుట్టలు పాములకిరువైనట్లు కాకుండా పదవులలో ఉన్నవారిని అడ్డం పెట్టుకొని ఇతరులు పెత్తనాలు చేయకుండా నివారించాలి. మహిళలు తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశానికి వన్నె తెచ్చిన వీరవనితలను ఆదర్శంగా తీసుకొని మహిళా సాధికారతకు ప్రాణం పోయాలి.

# ఉపకరణ శిబిరాలను ఉపయోగించుకోవాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న దివ్యాంగులు ఉచిత ఉపకరణ శిబిరాలను తప్పక ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఎంఏఎల్ కళాశాల లో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఉపకరణాలు, సహాయక పరికరాల ఉచిత పంపిణీ గుర్తింపు శిబిరంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఉపయోగపడే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఎంపీ లాడ్స్ తో జిల్లాలో ఏర్పాటు చేసినందుకు ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరాలను 27వ తేదీన చోడవరం 28న ఎలమంచిలి 29న నర్సీపట్నంలలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవయవలోపంతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. వారికి తగిన సహాయ సహకారాలు అందించినట్లయితే వాళ్లు కూడా అన్ని రంగాలలో రాణిస్తారన్నారు. ఎం.పీ. డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవని పెద్దలు తెలిపారని, అందులో భాగంగానే తన వంతుగా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో పాల్గొన్న వారు తమకు తెలిసిన వారికి కూడా శిబిరాలను గూర్చి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు వేయి మంది వరకు విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారని వారందరికీ తాగునీరు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు విన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. కే.వి. మురళీకృష్ణ జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్ డి ఆర్ డి ఎ పి.డి. లక్ష్మిపతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, అనకాపల్లి అచ్యుతాపురం కసింకోట మునగపాక పరవాడ సబ్బవరం మండలాల ఎంపీడీవోలు సిడిపిఓలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలతో కలిసి పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర.!

ఆంధ్రప్రదేశ్, సెప్టెంబర్ 26: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో సారి వారాహి యాత్రకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 1 నుంచి ఉమ్మడి కృష్ణా జిల్లాలో వారాహి యాత్ర సాగనుంది. ఇప్పటికే మూడు విడతల యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కళ్యాణ్.. కాస్త గ్యాప్ తర్వాత మళ్లీ ప్రజల్లోకి వెళ్లనున్నారు. సుమారు 40 రోజుల విరామం తర్వాత వారాహి యాత్ర ప్రారంభం కానుంది. మొదటి విడత వారాహి యాత్రను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రారంభించి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ముగించగా.. రెండో విడతలో ఏలూరు నుంచి యాత్ర ప్రారంభించి పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ముగించారు. అలాగే మూడో విడత వారాహి యాత్ర విశాఖ పట్నంలో కొనసాగింది.

అయితే మూడు విడతల యాత్రలో కూడా ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు పవన్ కళ్యాణ్. ఒక వైపు సీఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలపై ఆరోపణలు చేస్తూనే స్థానిక ఎమ్మెల్యేల అవినీతి టార్గెట్‌గా పవన్ యాత్ర కొనసాగింది. స్థానిక సమస్యలపై ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆయా నియోజకవర్గాల పార్టీ నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై దిశానిర్దేశం చేసారు. ఇక మూడో విడతలో విశాఖపట్నంలో రెండు మాత్రమే బహిరంగ సభలు నిర్వహించారు. కానీ విశాఖపట్నంలో ఉన్న ప్రధాన సమస్యలపై క్షేత్రస్థాయి పర్యటనలు చేసారు పవన్. రుషికొండ, ఎర్రమట్టి దిబ్బలను పరిశీలించి ప్రభుత్వంపై విమర్శలు చేసారు. వాస్తవంగా పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభాని కంటే ముందున్న పరిస్థితికి ఆ తర్వాత పార్టీ పరిస్థితికి చాలా మార్పు వచ్చిందని జనసేన నేతలు చెబుతున్నారు. కానీ మొదటి 3 విడతల యాత్రకు నాలుగో విడత యాత్రకు ఎంతో మార్పు కనబడనుంది. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలతో పవన్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది.



### కీలక నియోజకవర్గాల్లో కలిసి టూర్

పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు ఈ సారి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటి 3 విడతల యాత్రలో కేవలం జనసేన పార్టీ బలోపేతం, ఓటింగ్ శాతం పెంచుకోవడం పైనే పవన్ ఎక్కువగా ఫోకస్ పెట్టారు. కానీ చంద్రబాబు అరెస్ట్, జైలుకి వెళ్లిన తర్వాత ఏపీ రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. చంద్రబాబుతో ములాఖత్ కోసం వెళ్లిన పవన్ కళ్యాణ్ అనూహ్యంగా పొత్తులపై స్పష్టత ఇచ్చేసారు. తెలుగుదేశం పార్టీతో కలిసే ఎన్నికలకు వెళ్తున్నామని ప్రకటించారు. దీంతో జనసేనతో పాటు తెలుగుదేశం పార్టీకి కూడా పవన్ నిర్ణయం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. అయితే పొత్తుల ప్రకటన తర్వాత యాత్ర స్వరూపం ఎలా ఉంటుందనే చర్చ మొదలైంది. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పవన్ నాల్గో విడత టూర్ సాగనుంది. మచిలీపట్నం కేంద్రంగా నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పర్యటనలకు పవన్ వెళ్లనున్నట్లు తెలిసింది. కృష్ణా జిల్లాలో కాపు సామాజికవర్గం ఎక్కువగా ఉండే అవనిగడ్డ, మచిలీపట్నం, పెడనతో పాటు ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కైకలూరు నియోజకవర్గంలో పవన్ పర్యటన సాగనుంది. నాలుగు నియోజకవర్గాల్లో వైసీపీలో కీలక నేతలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అవనిగడ్డ నుంచి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని, పెడన నుంచి మంత్రి జోగి రమేష్, కైకలూరు నుంచి దూలం నాగేశ్వరరావు ఎమ్మెల్యేలుగా ఉన్నారు.

అయితే సింహాద్రి రమేష్ బాబు, దూలం నాగేశ్వరరావులు పవన్‌పై విమర్శలు చేసింది చాలా తక్కువ సందర్భాల్లో మాత్రమే. కానీ పవన్ కళ్యాణ్ పేరు చెబితేనే ఎమ్మెల్యే పేర్ని నాని, మంత్రి జోగి రమేష్ ఒంటి కాలిపై లేస్తారు. సీఎం జగన్‌ను పవన్ ఏదైనా విమర్శిస్తే వెంటనే రంగంలోకి దిగిపోతారు పేర్ని నాని. అంతేకాదు ఇటీవల ఇద్దరి మధ్య చెప్పుల దొంగతనం గోల కూడా సాగింది. దీంతో మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ పర్యటన చాలా ఉత్కంఠగా మారింది. మొత్తం ఈ నాలుగు నియోజకవర్గాల్లో రెండు స్థానాల నుంచి జనసేన బరిలో ఉంటుందనే ప్రచారం జరుగుతుంది. మచిలీపట్నం, అవనిగడ్డ స్థానాల్లో జనసేన పోటీలో ఉంటుందనే ప్రచారం కూడా ఉంది. మరోవైపు పొత్తుల ప్రకటన తర్వాత జరుగుతున్న యాత్రలో టీడీపీ నాయకుల పాత్ర ఎంటనే చర్చ కూడా మొదలైంది.

**టీడీపీ నేతలతో కలిసి సాగనున్న వారాహి యాత్ర**

తెలుగుదేశం పార్టీతో జనసేన కలిసి వెళ్తుందన్న పవన్ ప్రకటన తర్వాత క్షేత్రస్థాయిలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. పవన్ ప్రకటన తర్వాత చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న దీక్షలు, ఆందోళనల్లో జనసేన నాయకులు కూడా పాల్గొంటున్నారు. కొన్ని చోట్ల రెండు పార్టీల కీలక నేతలు సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయితే వారాహి యాత్రలో కూడా తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనేలా రెండు పార్టీల నాయకులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పవన్‌తో పాటు వారాహిపై ఆయా నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జిలు కూడా హాజరయ్యే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పవన్ వారాహి యాత్ర ఈ సారి రెండు పార్టీల ప్రచార యాత్రగా మారుతుందని కూడా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# విజయవాడలో సీబీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమాలు

## కోనేరు బసవయ్య చౌదరి పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమం



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) గుంటూరు, కృష్ణా జిల్లాల ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ-2023 పై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

ఈనెల 15వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీన మహాత్మా గాంధీ 154వ జయంతి వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతే సేవలో భాగంగా, ఈ ఏడాది చెత్త రహిత భారత్ నిర్మాణంపై రెండు జిల్లాల్లో వివిధ అవగాహన, వ్యాస రచన, డ్రాయింగ్, క్విజ్ మరియు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సీబీసీ గుంటూరు,కృష్ణా జిల్లాల ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఆర్. రమేశ్చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడ పటమటలో కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో మాట్లాడుతూ, సంపూర్ణ స్వాతంత్ర్యంతో పాటు గాంధీజీ ఆశించిన స్వచ్ఛ భారత్ నిర్మాణంలో ప్రజలు, భావి పౌరులు విద్యార్థుల భాగస్వామ్య అవసరాన్ని ఆయన వివరించారు. స్వచ్ఛత ఇంటి నుంచి ప్రారంభమయి పని స్థానం వరకు కొనసాగుతుందని, చెత్తను తడి, పొడి మరియు ఇతర వ్యర్థాలను తగిన విధంగా విభజించి సూచించిన విధంగా పారవేయాలని తెలిపారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రమేశ్చంద్ర అన్నారు.

విద్యార్థులు వారానికి రెండు గంటలు స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొంటామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతే సేవలో భాగంగా కోనేరు బసవయ్య చౌదరి పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల విజేతలకు రమేశ్చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగర్ బహుమతులు అందజేశారు. అనంతరం, విద్యార్థులు పాఠశాల ఆవరణలో స్వచ్ఛత అభియాన్ లో పాల్గొన్నారు.

# భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న వినాయక ప్రతిమ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినాయక నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా స్థానిక వన్ వే ట్రాఫిక్ డౌన్ లో ఏ వన్ కింగ్స్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం చూపర్లను విశేషంగా ఆ కట్టుకుం టుంది. విగ్రహం చూసేందుకు పంచలోహ విగ్రహంలా కనిపిస్తుం డడంతోవిగ్రహాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్య లో తరలి వచ్చి వినాయకుడికి పూజలు సమర్పిస్తున్నారు. స్థానిక కళాకారుడు కోడూరు సాయి తేజ ఈ విగ్రహాన్ని రూపొందించారు. శిల్పకళాకారుడు తేజ వినాయక చవితి సందర్భంగా విన్నూత్న గా విగ్రహాలను రూపొందించారు. గతంలో సబ్బులతో రూపొందించిన వినాయక విగ్రహం ఈ ప్రాంత ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# ఘనంగా ఏకోత్తర సహస్ర కలశ స్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము లో మంగళవారం పవిత్ర ఉత్సవాల భాగంగా ఆలయం మండపంలో ఐదవ రోజు ఉదయం నుంచి విశేష పూజలు హోమములు, సాయంత్రం ఏకోత్తర సహస్ర కలశ స్థాపన మండపారాధన , వెండి అష్టోత్తర శతక స్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ధర్మకర్తలు శ్రీధరాల కోమలి, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మి, సూరిశెట్టి చిన సన్యాసిరావు, బెల్లాన అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయ్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 301 దీపాలతో వినాయక, శివుని ఆకారాలలో దీపాలంకరణ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో బయ్యవరం గ్రామంలోని శ్రీనివాస కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం రాత్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన దీపారాధన చూపరలను ఆకట్టుకుంది. వినాయకుని, శివలింగాల ఆకారాల్లో అమర్చి ఉంచిన సుమారు 301 ప్రమిదులలో దీపాలను అర్చకుడు గౌరీ శంకర్ శర్మ మంత్రోచ్చారణ నడుమ స్థానిక మహిళలు, భక్తులు గణేషుని నామాన్ని స్మరిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో వెలిగించి దీపారాధన చేశారు.ఈ దీపాల కాంతులలో వినాయకుని, శివుని ఆకారాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల వెంకట్, అప్పాన శేషు, రాపూరి శ్రీనివాసరావు, రాపూరి అర్జునరావు, పందుల లోవరాజు, నక్కన నూకేష్, నక్కన మనేష్, గెంజి గౌరీ శంకర్, సియ్యాదుల బాబూజీ, శ్రీను, మొగ్గ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోని ఆర్‌ఎస్పీ జంక్షన్ వద్ద హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు సమాచారం మేరకు.. బైక్పై వెళ్తున్న దంపతులను ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న చుక్కా రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆయన భార్య కృష్ణవేణి తీవ్రంగా గాయపడింది. 5వ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలే దేశాభి వృద్ధికి ఆటంకాలు

విజయవాడ, (విశాఖ సమాచారమ్): ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ లో ఇన్నేళ్లుగా వేళ్ళూనుకుపోయిన 'అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు' అనే ఈ మూడు దేశ వినాశక శక్తులపై శాయశక్తులా పోరాడాల్సి ఉందనేది ప్రధాని నరేంద్రమోది నేత్రుత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం నిశ్చితాభిప్రాయం.ఈ మూడు దుష్ట శక్తులు దేశ ప్రజల ఆకాంక్షలను చిదిమేస్తూ దేశ పురోభివృద్ధిలో పెనుసవాళ్లు విసురుతున్నాయి. దేశ సంపదతోపాటు ప్రజల సామర్థ్యాలనూ ఈ మూడు అక్రమ శక్తులు నిలువునా దోచుకుంటున్నాయి అనేది ప్రధాని నరేంద్రమోది ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యలు పరిశీలిస్తే పరోక్షంగా ఇన్నేళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీయే దీనికి మూలం అన్న విషయం తేటతెల్లం చేస్తోంది.

మన దేశంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికీ మూలం అవినీతే, ఇది చెదపురుగులా అన్ని వ్యవస్థలతోపాటు దేశ సామర్థ్యాలన్నింటినీ ధ్వంసం చేసింది. అవినీతి నుంచి విముక్తి దిశగా ప్రతిచోటా, ప్రతి రంగంలోనూ మనం పోరాడాల్సిన అవసరం ఉందనేది ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం.కనుక దేశ ప్రజలు వీటికి వ్యతిరేకంగా స్పందించాలి అనేది కేంద్ర ప్రభుత్వం ఆకాంక్ష.అలాగే అవినీతిపై యుద్ధం చేయాలన్న నిర్ణయం మోదీ వ్యక్తిగత సంకల్పం కూడా అని ఇక్కడ చెప్పాల్సి ఉంది.

విచ్చల విడిగా పెరిగిపోయిన అవినీతిపై ప్రజల్లో ఏవగింపు కలిగే వాతావరణాన్ని ఇప్పుడు ప్రజల్లో సృష్టించాలి. కుళ్ళి కంపుకొడుతున్న దుర్గంధంపై

మనలోని ఏవగింపు భావన ఎలా కలుగుతుందో అదే తరహాలో అవినీతిని వ్యతిరేకించాలని, ప్రజా జీవనంలో

అవినీతిని మించిన చెడు మరొకటి ఉండదు. అందుకే మనం అవినీతి ప్రక్షాళనవైపు ద్రుష్టి మళ్లించాలి. అయితే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో అవినీతి నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది అని చెప్పాలి.దేశంలో ఎన్ డి ఏ అధికారం పగ్గాలు చేపట్టిన గత 9 ఏళ్లలో కేంద్రప్రభుత్వం సాధించిన క్షేత్రస్థాయి విజయాల పట్ల ఆశ్చర్యం కల్గిస్తుందనేది ఇక్కడ ప్రస్థావించాలి.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వింటే కేంద్రం తీసుకున్న చర్యలు ఆశ్చర్యం కల్గించక తప్పని స్థితి.ఈ గణాంకాలు పరిశీలిస్తే జాతీయ స్థాయిలో దాదాపు పది కోట్ల మంది వరకు ప్రభుత్వ పథకాలు ఆక్రమ లబ్ధి పొందడాన్ని తొలి చర్యగా నిరోధించటం జరిగింది. ఈ 10 కోట్ల మంది కూడా నూటికి నూరు శాతం బినామీలు. వీరు దశాబ్దాలుగా సాగిస్తున్న ప్రజా సొమ్మును దోచుకుంటున్నారు. ఇలాంటి అవినీతి కార్యకలాపాలను అరికట్టటం తోపాటు అవినీతిపై కూడా మరింత యుద్ధాన్ని మరింత ఉధృతం చేయాలి. గతంలో అప్పటి ప్రభుత్వాల లోపభూయిష్టంతో

కెమెరా కంటికి చిక్కినప్పటికీ అవినీతిపైన చర్యలు చేపట్టెందుకు చొరవ చూపేవి కావు. కానీ,ఆనాటితో పోలిస్తే గడచిన తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం అడ్డుకట్ట వేసిన అవినీతిపరులపై కోర్టులలో అనేక కేసులు దాఖలయ్యాయి. అలాగే అలాంటి అవినీతిపరులకు బెయిలు సులువుగా లభించకుండా చట్టం కచ్చితంగా పనిచేస్తోంది కూడా అనేది చెప్పాలి.కేంద్ర ప్రభుత్వం అవినీతిపై చిత్తశుద్ధితో, నిజాయితీగా పోరాడుతున్న నేపథ్యంలో, అందుకు తగిన పటిష్టమైన వ్యవస్థ రూపొందించి ముందుకెళ్లటం జరుగుతోందని చెప్పాలి.దేశ ప్రజానీకం దేశాభివృద్ధిని కోరుకుంటుంటే, అమృత కాల్ ముగిసే 2047 నాటికి వికసిత భారత

స్వప్నాన్ని సాకారం చేసుకోవాలని దేశప్రజలు ఆకాంక్షిస్తుంటే, అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని సంకల్పించాల్సి ఉంది . ఇదే ధోరణితో ముందడుగు వేయాలనేది నిర్విదాంశం.

అయితే భారత ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయం ప్రకారం స్వాతంత్ర్యఅనంతరం దేశంలో అనువంశిక రాజకీయాలు కూడా మన దేశాన్ని నాశనం చేశాయని,ఈ వంశపారంపర్య వ్యవస్థ దేశాన్ని పట్టి పీడిస్తూ ప్రజల హక్కులను కూడా హరించిందనేది ఇక్కడ ప్రస్థావించాల్సి ఉంది. ఇకపోతే మూడో దుష్టశక్తి బుజ్జగింపుల పర్వము.ఇది భారత వాస్తవిక దృక్పథాన్ని, సామరస్యపూరిత జాతీయ లక్షణాన్ని కూడా మసకబార్చింది.అనువంశికంగా అధికారం దక్కించుకున్న పాలకులు ప్రతి వ్యవస్థనూ ఇలాగే దారుణంగా నాశనం చేశారు అనేది ప్రస్తుత కేంద్రంలో అధికారంలో వున్నా ప్రభుత్వ స్థిర నిర్ణయం. అంతేకాక ఇన్నేళ్లు సాగిన బంధుప్రీతి, బుజ్జగింపులు కూడా దేశానికి పెనుముప్పు తెచ్చిపెట్టాయి.ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వరకు ఒక 'ఒక రాజకీయ పార్టీ' దేశ ప్రజాస్వామ్యాన్ని వక్రీకరించి విచ్ఛిన్నం చేసింది. ఈ రుగ్మత భారత ప్రజాస్వామ్యాన్ని ఎన్నటికీ బలోపేతం కానివ్వదు కూడా. అయితే

ఆ రాజకీయ పార్టీ తమ కుటుంబానికి చెందినది కనుక కుటుంబం ద్వారా, కుటుంబం కోసం మాత్రమే అది ఆలోచిస్తుంది. కనుక దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ముందు బంధుప్రీతి నుంచి విముక్తులం కావాలి అనేది ప్రధాని నరేంద్ర మోదీ ఆశయం అనేది అయన మాటల్లో స్ఫురించింది.

అయితే ఇన్నేళ్లుగా ఇంతగా ముదిరిపోయిన, అనివార్యంగా మారిన బుజ్జగింపుల నుంచి ముందుగా విముక్తి కావాల్సింది ఉంది. "సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" అన్న రీతిలో ప్రతి ఒక్కరికీ వారి వారి హక్కులు దక్కాలి. కనుక సామాజిక న్యాయ పునరుద్ధరణ అనివార్యం, అయితే,బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు సామాజిక న్యాయాన్ని బుజ్జగింపు ధోరణి దారుణంగా దెబ్బతీసింది అని చెప్పాలి.ఇందుకు కారణాలు- ఆ రకమైన ఆలోచనా ధోరణి, బుజ్జగింపు రాజకీయాలు, బుజ్జగింపు పథకాలే అనేది తిరుగులేని ఉదాహరణలుగా చెప్పాలి . సామాజిక న్యాయాన్ని పూర్తిగా అంతం చేసిన అవినీతి,రాజకీయ బుజ్జగింపులతో దేశ అభివృద్ధికి విఘాతం కలిగించే పెనుసవాళ్లుగా ప్రజలు గుర్తించాలి. ఈ నేపథ్యంలో దేశంలోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, సోదర సోదరీమణులు, తదితరులందరి హక్కుల కోసం ఊడల్లా వేళ్ళునుకుపోయిన వాటిని పెకలించివెయ్యాల్సి ఉంది.

అమృత కాల్ 2047లో జరుపుకోనున్న స్వాతంత్ర



శతాబ్ది ఉత్సవాల సందర్భంగా త్రివర్ణ పతాకం ఎగురవేసే నాటికి 140 కోట్ల మంది దేశ ప్రజల సంకల్పం సాకారం కావాలి. అప్పుడే యావత్ ప్రపంచం పరిపూర్ణత సాధించిన భారతాన్ని వేనోళ్ల కొనియాడుతుంది. ఈ నమ్మకంతో, ఈ సంకల్పంతో

భరతమాత కోసం ఏకమై జాతి మొత్తం అంకితభావంతో కృషి చేయాల్సిన సమయం ఈ అమృత కాలం అని చెప్పాలి. ఈ శకంలో ప్రజల కార్యాచరణ, వేసే అడుగులు, త్యాగాలు, మన తపస్సు మన వారసత్వాన్ని నిర్వచిస్తాయి. "సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" అంటూ మనం ఒకదాని వెంట మరొకటిగా నిర్ణయాలు తీసుకుని రాబోయే వెయ్యేళ్ల భారత స్వర్ణ చరిత్ర పదిలంగా ఉంటుందని చెప్పాలి.తదనుగుణంగా ఈ కాలంలో చోటు చేసుకోబోయే సంఘటనలు రాబోయే 1000 సంవత్సరాలను తప్పక ప్రభావితం చేస్తాయి అనేది ప్రధాని నరేంద్ర మోదీకి తిరుగులేని నమ్మకం అని నిసందేహంగా చెప్పక తప్పదు. అయితే ఇక్కడొక విషయం చెప్పాలి, అదేమంటే అవినీతి బంధు ప్రీతి గురించి ఇంతగా మధనపడే ఎన్ డి ఏ ప్రభుత్వం దాని నేత వేలకోట్లు బ్యాంకు రుణాలు ఎగవేసి దేశం విడచి పారిపోతే ప్రేక్షక పాత్ర వహించటం, హిందుత్వం పేరుతో అధికారం సాధించిన వారు దేశంలో పలుచోట్ల హిందుత్వం పై, హిందూ ఆలయాలపై అనేక దాడులు జరిగటం,ప్రముఖ ఆలయాల్లో సామాన్య భక్తులకు అందుబాటులో లేకుండా దారుణంగా ధరలు పెంచితే దార్మిక సంస్థలను వ్యాపారం సంస్థలుగా మార్చవద్దని కనీసం కించిత్ మాట్లాడక పోవటం వెరసి మైనారిటి గా మారిపోతున్న హిందూ మతం గురించి పట్టించుకోని ఈ ప్రభుత్వం పై కూడా ప్రజలు అసంతృప్తిగా ఉన్నారనే విషయం కూడా హిందూ భావజాలం పుణికి పుచ్చుకున్న ఆర్ ఎస్ ఎస్ మూలాలున్న ప్రధాని నరేంద్ర మోదీ గమనించక పోవటం దురదృష్టకరం -ఒక వేళ గమనించినా రాజకీయ పరిస్థితిలో ఈ మౌనం తప్పక పోవటం అంటే - అది మరింత దురదృష్టకరం అని చెప్పాలి.



చలాది పూర్ణచంద్ర రావు
సీనియర్ జర్నలిస్ట్ &
పొలిటికల్ ఎనలిస్ట్
9491545699

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డిఆర్ఎం/ పనులు/బిజెడ్ఎ/25/2023 తేది. 25.09.2023 PUB/1088

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.:- 1., టెండరు నెం. : - ఈ-23-సౌత్-బిజెడ్ఎ-2023 పని వివరణ : - పని పేరు :- సిటిఆర్(పి)- సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో కెఎంఎల్‌పి యార్డు వద్ద కి.మి. 151.000 నుండి 152.670 వరకు మూడవ లైన్‌పై 1.670 కి.మి.లు పూర్తి చేయు కాలము: 06 (ఆరు) నెలలు టెండరు విలువ: రూ. 3579918/- ధరావత్తు: రూ. 71600/- మూసివేయు తేది : 06/10/2023

వ.నెం.:- 2., టెండరు నెం. : - ఈ-20-బ్రిడ్జెస్-బిజెడ్ఎ-2023 పని వివరణ : - పని పేరు :- బిజెడ్ఎ డివిజన్: బిజెడ్ఎ-విఎస్‌కెపి, బిజెడ్ఎ-బివిఆర్ఎం & బిజెడ్ఎ- జిడిఆర్ సెక్షన్లు- ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ యొక్క పరిధిలో బివిఆర్ఎం- ఎకెపి నడుమ (6X30.50ఎం) కి.మి. 744/16-28 వద్ద గల వంతెన నెం. 703 వద్ద ఎన్‌బిఎం-ఎన్‌డిడి నడుమ కి.మి. 549/30-34 వద్ద వంతెన నెం. 220 & కి.మి. 151/8-9 (1X61.0) వద్ద 7 బి/ఎల్ మరియు కెఎల్‌డివి-ఎన్‌డిడి నడుమ ప్రతిపాదిత వాటర్ లెవెల్ మానిటరింగ్ సిస్టం అమర్చుట, మరియు సీనియర్ డిఇఎన్/బిఆర్. బ్రిడ్జ్/బిజెడ్ఎ క్రింద ఎడిఇఎన్/ బిఆర్/సౌత్/బిజెడ్ఎ యొక్క కెవిఆర్-ఎఎస్‌ఆర్ నడుమ కి.మి. 300/12-22 వద్ద వంతెన నెం. 594 డౌన్. యుపిడి- ఎస్‌కెఎం నడుమ కి.మి. 257/26-34 వద్ద వంతెన నెం. 518 డౌన్‌ల వద్ద ప్రతిపాదిత వాటర్ లెవెల్ మానిటరింగ్ సిస్టం అమర్చుట. పూర్తి చేయు కాలము: 02 (రెండు) నెలలు టెండరు విలువ: రూ. 17.58.724/- ధరావత్తు: రూ. 35.200/- మూసివేయు తేది : 16/10/2023

వ.నెం.:- 3., టెండరు నెం. : - ఈ-19-బ్రిడ్జెస్-బిజెడ్ఎ-2023 పని వివరణ : - పని పేరు :- జిడిఆర్-విఎస్‌కెపి సెక్షన్: ఎస్ఎస్ఈ/బిఆర్/1/ఆర్‌జెవై సెక్షన్ క్రింద వంతెన నెంబర్లు 236 అప్ అండ్ డౌన్(3X12.19), 245 డౌన్ (3X12.19), 614 అప్ అండ్ డౌన్(3X12.19), 628 అప్ (6X12.19) మరియు ఎస్ఎస్ఈ/బిఆర్/బిటిటిఆర్ సెక్షన్ క్రింద 355/ఎ అప్ అండ్ డౌన్(2X9.15ఎం)లకు రీ గర్డరింగ్ చేయుచూ రిహాబిలిటేషన్ చేయుట. పూర్తి చేయు కాలము: 14 (పద్నాలుగు) నెలలు టెండరు విలువ: రూ. 9,95,45,732/- ధరావత్తు: రూ. 647700/- మూసివేయు తేది : 16/10/2023

1) ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడితేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ
A1502

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

పంచాంగం

బుధవారం 27-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

**తిథి : శు. త్రయోదశి రా. 08.03**
**నక్షత్రం : ధనిష్ఠ ఉ. 06.03**
**వర్జ్యం : ప. 12.40 ల 02.10**

## ప్రతి వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అక్టోబర్ ఒకటి నుండి జరుగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా రోగుల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మంగళవారం పాడేరు మండలం దిగువ మోదాపుట్టు లో గల గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాటశాలలో పైలట్ ప్రాజెక్ట్ గా నిర్వహించిన వైద్య శిభిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిభిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ అక్కడ హాజరైన రోగులతో ముచ్చటించి వారి అనారోగ్యాలకు సంభంధించి డాక్టర్ల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలన, తద్వారా ఆరోగ్యం మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వైద్య శిభిరానికి వైద్య నిపుణులను కేటాయించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాలనుండి రప్పించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగాకంటి వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్, ఆర్తోపెడిసియన్, గుండె సంబంధిత వైద్య నిపుణులు ఉండాలని,అదేవిధంగా అవసరమైనమందులు అందుబాటు లో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్య శిభిరానికి హాజరైన వారందరికీ హెచ్.బి, బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలుతప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఇతర వ్యాధులకు సంభందించి వ్యాధి నిర్ధారణ పరీక్షల అనంతరం పోజిటివ్ వచ్చిన వారికి తెలియజేయటంతో పాటు క్రమం తప్పకుండా ట్రాక్ చేస్తూ మందులు వాడే విధంగా ఆశ వర్కర్ కు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. వ్యాధి రకాన్ని బట్టి కేటగిరీ వారిగా హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి వైద్య శిభిరానికి ప్రత్యేక వైద్య నిపుణులను మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.

బిపి తో భాద పడుతున్న ఒక రోగిని పరామర్శించి అతనికి రెండు నెలలకు సరిపడా మందులు ఇప్పించటంతో పాటు మందులు క్రమం తప్పకుండా వాడుతూ, ఉప్పు, కారం, మషాలా తగ్గించాలని, ధూమపానం, మద్యపానం మానివేయాలని తద్వారా ఆరోగ్యం పరిరక్షించుకోవాలని హితభోద చేసారు. అదే విదంగా కే. రోహిత్ అనే నాల్గు సంవత్సరాల వయసు గల మానసిక ఎదుగుదల సరిగా లేని, తరచూ ఫిట్స్ తో బాధ పడుతున్న బాబును ఎత్తుకుని పరిశీలించి అతని మానసిక ఎదుగుదలకు చికిత్స అందించాలని వైద్యులను కోరారు. వారి పేద స్థితికి చలించిన కలెక్టర్ ఆ అబ్బాయికి 61 శాతం శారీరక వికలాంగం ఉన్నందున వికలాంగ పించన్ మంజూరుకు పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**గిరి పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టండి:** గిరి పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని డి. మోదాపుట్టు గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాటశాల ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జగనన్న సురక్ష వైద్య శిబిరం ప్రారంభంలో భాగంగా ఆ పాటశాలను పరిశీలించిన కలెక్టర్ అక్కడ సుపాయలపై ఆరా తీసారు. పాటశాలకు కిచెన్ చిన్నదిగా ఉన్నందున భోజనాలకు ఇబ్బంది పడుతున్నామని, కిచెన్ ను అనుకుని ఉన్న స్థలంలో షెడ్ ఏర్పాటు చేస్తే పిల్లల భోజనంకు వర్షం వచ్చినా ఇబ్బంది ఉండదని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకు వచ్చారు. అదే విధంగా మరుగుదొడ్లు ఉన్నప్పటికీ రన్నింగ్ వాటర్ లేనందున ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించుకుని ఖర్చైన బిల్లును ఎటి డబ్ల్యుఓ ద్వారా అందజేస్తే ఖర్చును సంబంధిత వ్యక్తికీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు బ్రేక్: జీవీఎల్

అడిగిన ఫలితంగా ఫలితంగా గత ఏప్రిల్ లో స్పెషల్ రైలు నడిపారు. వారంలోరెండు రోజులు నడిచినంత వరకూ ఎక్కువ ఆక్యుపెన్సీతో నడిచింది. రైల్వే బోర్డ్ నుంచి విశాఖ నుంచి వారణాసికి బుధవారం, ఆదివారాల్లో అప్ ట్రెన్ లు. మంగళవారం , శుక్రవారం డౌన్ ట్రెన్లు వుంటాయి. అతిత్వరలో రైళ్లు ప్రారంభించబోతున్నారు. దసరాకల్లా వస్తుందని ఆశిస్తున్నాము. డైలీ నడిచే రైలుగా కూడా త్వరలో సాధించుకుంటాము. రైల్వే జోన్ గురించి కూడా పనులు వేగవంతమవుతున్నాయి. కేంద్ర ప్రాధాన్యతల్లో విశాఖ అగ్రస్థానంలో వుంది. గ్రోత్ హబ్స్ గా నగర ఆధారిత అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాము. నాలుగు నగరాల్లో విశాఖ ను ఒకటిగా ఎంపిక చేశాము. ముంబై , సూరత్, విశాఖ, వారణాసి నగరాలు ఎంపిక చేశాము. నీతి ఆయోగ్ దీనిపై కసరత్తు చేస్తోంది. విజన్ విశాఖ 2030 పేరుతో అనేక సమావేశాలు చేశాము. పి.ఎమ్ గతిశక్తి కింద పోర్ట్ కు 24/7 కనెక్టివిటీ వుండాలి. కొత్త హైవేస్ ను ప్రతిపాదించాం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు 70 శాతం విశాఖ నుంచే జరుగుతోంది.

బ్లూ ఎకానమీ సాధనలో విశాఖ ప్రధాన భూమిక పోషిస్తోంది. ఫార్మా సెక్టార్ అభివృద్ధి కి కూడా సమావేశం నిర్వహిస్తాము. నీతి ఆయోగ్ చేపట్టే 2047 ప్లానింగ్ లో విశాఖ ను అంతర్భాగం చేస్తాము. ఎస్సీ వర్గీకరణ సమస్య సుప్రీంకోర్టు లో పెండింగ్ లో వుంది. మాదిగ సామాజిక వర్గాల ప్రతినిధులతో కేంద్ర మంత్రి నారాయణ స్వామి కలిశారు.

కోర్టుల నుంచి సముచిత నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాము. ఢిల్లీలో నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ పబ్లిక్ హీరింగ్ జరిగింది. నాలుగు కులాలకు సంబంధిచిన ప్రతినిధులు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిని కలిసి వినతులు ఇచ్చారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదు...ఇది ప్రజలందరి అస్తి.. పబ్లిక్ సెక్టార్ రంగంలో కొనసాగించాలన్నా లాభాల బాటలోకి తీసుకు రావడం మా ప్రధాన కర్తవ్యం. స్టీల్ ప్లాంట్ సక్రమంగా నడవడం దేశానికే అవసరం.. ప్లాంట్ కు ఐరన్ ఓర్ బచేలి నుంచి ఇవ్వాలని నేను అడిగాను.. ఎన్ఎండిసి నుంచి పూర్తిగా ముడిసరుకు రాకపోవడానికి మాన్ సూన్ కారణం. ఎన్ఎండిసి 3 రేక్స్ ఇవ్వడానికి అంగీకరించారు..పూర్తి స్థాయి సరఫరా చేయబోతున్నారు.. ఐరన్ ఓర్ విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఇవ్వకపోవడానికి బిజేపి ప్రభుత్వం కారణమా. పరిస్థితిని చక్క దిద్దే ప్రయత్నం చేస్తున్నాము. మూడో బ్లాస్ట్ ఫర్నేస్ వాడుకలో లేకపోవడంతో 5 మిలియన్ టన్నులకు మించి ఉత్పత్తి జరగడంలేదు.

## జ్యువెలరీ షోరూంలో ఏకంగా రూ.25 కోట్ల నగలు ఎత్తుకెళ్లిన దొంగలు

విలువైన నగలు మొత్తం మూటగట్టేశారు. దాంతో పాటు షోరూంలో కస్టమర్లు చూసేందుకు అందుబాటులో ఉంచిన నగలను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు.

ప్రతి సోమవారం దుకాణానికి సెలవు కావడంతో ఆదివారం సాయంత్రమే షోరూంకు తాళాలు వేసి వెళ్లిపోయారు షోరూం యజమాని, సిబ్బంది. తిరిగి మంగళవారం అంటే సెప్టెంబర్ 26న ఉదయం యథావిధిగా షో రూమ్ తెరిచేందుకు వచ్చారు. షాపు తెరిచిన సిబ్బంది, చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు జ్యులవెరీ షోరూమ్‌ని సందర్శించారు. చుట్టుపక్కల ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరా ఫుటేజ్‌ని సేకరించి పరిశీలిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి క్లూ లభించలేదని, ఎవరినీ అరెస్టు చేయలేదని తెలిసింది. ఇదిలా ఉంటే, సెప్టెంబర్ 25న హర్యానాలోని అంబాలాలో కూడా ఇదే తరహా దోపిడీ జరిగింది. అక్కడి సహకార బ్యాంకులోకి చొరబడిన దొంగలు నగలు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. బ్యాంకులోకి ప్రవేశించేందుకు గ్యాస్ కట్టర్‌తో గోడకు రంధ్రం చేసి 32 లాకర్లను పగులగొట్టినట్లు పోలీసులు తెలిపారు. వారాంతానికి బ్యాంకు మూసి ఉండడంతో సోమవారం ఉదయం చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది.

## 10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పనే రోజ్ గార్ మేళాల లక్ష్యం

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీజేపీదే అన్నారు. పీ ఎం విశ్వ కర్మ యోజన పథకం చిన్న వృత్తి కళాకారులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ లకు కూడా ఉపయోగ పడుతుంది అన్నారు. ఉపాధి కల్పన కు ప్రధాని మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల మందికి ఉపాధి కల్పన లక్ష్యం గా వుంది అన్నారు. తపాలా శాఖ విశాఖ డివిజన్ పోస్ట్ మాస్టర్ జనరల్ బీ.రాములు మాట్లాడుతూ, విశాఖలో 163 మందికి ఆరు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు వచ్చాయి అన్నారు. తపాలా శాఖలో 119 ఉద్యోగాలు వచ్చాయి అన్నారు.

ఇప్పటి వరకు 8 రోజ్ ఘర మేళాలు జరిగాయి అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కస్టమ్స్ చీఫ్ కమిషనర్ రుషి గోయల్, జీ ఎస్ టి చీఫ్ కమిషనర్ ఎం ఆర్ ఆర్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి వీడియో సందేశం తిలకించారు.

అనంతరం కేంద్ర మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

## జీవీఎల్ సాధించిన మరో విజయం

చేసిన ఎంపీ జీవీఎల్ కు పలువురు హిందూ మత సంఘాల వారు మరియు తెలుగువారు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతకాలంగా వారణాసి ప్రయాణానికై వివిధ ప్రాంతాల నుంచి రైళ్ళను బుక్ చేసుకుని వెళ్లే దుస్థితి నుండి తప్పించి, నేరుగా విశాఖపట్నం నుండి ప్రయాణించే సౌకర్యం కలగజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ కాశీ విశ్వనాథుని ఆశీస్సులు వారికి ఎప్పుడూ ఉంటాయని పలు హిందూ సంఘాలు వారు తెలుగు ప్రజలు జీవీఎల్ ను ఆశీర్వదించడం జరిగింది.

విశాఖపట్నం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చినందుకు రైల్వే మంత్రికి భాజపా ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. తమ డిమాండ్‌ను నెరవేర్చడంలో ఎంపీ జీవీఎల్ చేసిన కృషిని పలువురు పుర్వాంచల్ వాసులు,ఉత్తర భారతీయులు అభినందించారు.

## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ఏ14గా నారా లోకేష్

స్పష్టం చేసింది కోర్టు. కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఇప్పటికే చంద్రబాబును 2 రెండు రోజుల కస్టడీకి తీసుకుంది సీఐడీ. అయితే, సరైన సమాచారం రాలేదని, ఇంకా విచారించాల్సిన అవసరం ఉందంటూ సీఐడీ మరో 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది.

**సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్, బుధవారం విచారణ..**

చంద్రబాబు అరెస్టు అయినప్పటి నుంచి స్కిల్ స్కామ్ కేసు నుంచి బయటపడేందుకు న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. అయితే.. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయడంతో ఇప్పుడు సుప్రీంకి వెళ్లారు. చంద్రబాబు తరపున న్యాయవాదులు దాఖలు చేసిన మెన్షన్ మెమోపై నిర్ణయం తీసుకున్న సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్.. బుధవారం విచారణ చేపడతామని తెలిపారు. కాగా, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబుపై కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## 'ఆధార్'పై మూడీస్ సంచలన ఆరోపణలు.. గట్టిగా బదులిచ్చిన కేంద్రం

చేతికి చిక్కే ప్రమాదం ఉంది" అని మూడీస్ తన నివేదికలో పేర్కొంది.

**కేంద్రం వివరణ ఇదే..**

అయితే, మూడీస్ నివేదికను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఎలాంటి ఆధారాల్లేకుండా రేటింగ్ సంస్థ ఆ ఆరోపణలు చేసిందని దుయ్యబట్టింది. "ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన డిజిటల్ ఐడీ ఆధార్. గత పదేళ్లుగా వంద కోట్లకు పైగా భారతీయులు దీనిపై విశ్వాసం ఉంచారు. తమ గుర్తింపును ధ్రువీకరించేందుకు 100కోట్ల సార్లకు పైగా దీన్ని వినియోగించారు. మూడీస్ తన నివేదికలో చెప్పిన అభిప్రాయాలను సమర్థించేలా ఎలాంటి అధ్యయనాలను ప్రస్తావించలేదు. ఆ సంస్థ చేసిన ఆరోపణలను రుజువు చేసే ప్రయత్నమూ చేయలేదు" అని ఉడాయ్ (%ఖ×ణూ×%) ఓ ప్రకటనలో వెల్లడించింది.

"అంతేగాక, ఆధార్ బయోమెట్రిక్ కోసం కేవలం వేలిముద్ర మాత్రమే కాకుండా, ఫేస్ అథెంటికేషన్, ఐరిస్ అథెంటికేషన్ వంటి కాంటాక్ట్‌లెస్ మార్గాలు కూడా ఉన్నాయన్న విషయాన్ని మూడీస్ విస్మరించింది. దీంతో పాటు.. చాలా కేసుల్లో మొబైల్ ఓటీపీని వినియోగించుకునే సదుపాయం అందుబాటులో ఉంది. ఇక, సెంట్రలైజ్డ్ ఆధార్ వ్యవస్థలో భద్రతా, గోప్యతా ముప్పు పొంచి ఉందని నివేదికలో వాదించారు. కానీ, ఆధార్ డేటాబేస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి డేటా ఉల్లంఘనలు జరగలేదు. ఆ విషయాన్ని ఇప్పటికే చాలా సార్లు పార్లమెంట్ ముందు నివేదించాం" అని ఉడాయ్ తమ ప్రకటనలో వివరించింది.

## 80మంది జడ్జీల నియామకాల విషయంలో కేంద్రంపై సుప్రీం సీరియస్

తిరిగి రావాలని కోరింది. ఈ కేసు విచారణను అక్టోబర్ 9కు వాయిదా వేసింది.ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కౌల్.. తాను చెప్పాల్సింది చాలా ఉందని, కానీ తానే ఆపేస్తున్నానని అసహనం వ్యక్తం చేశారు. ఏజీ ప్రతిస్పందించడానికి ఒక వారం గడువు కోరినందున తాను మౌనంగా ఉన్నానని, కానీ తదుపరి విచారణలో మాత్రం తాను నిశ్శబ్దంగా ఉండనని తెలిపారు. న్యాయమూర్తుల నియామకం అనేది సుప్రీంకోర్టు , కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య వివాదంలో కీలకమైన అంశంగా మారింది. న్యాయమూర్తుల ఎంపికలో ప్రభుత్వ పాత్ర ఉండాలని కేంద్ర మంత్రులు వాదిస్తున్నారు. కానీ న్యాయమూర్తుల నియామకాల్లో కేంద్రానికి హక్కు కల్పించే జాతీయ న్యాయ నియామకాల చట్టాన్ని అక్టోబర్ 2015లో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# గుడ్లు తింటే హార్ట్ అటాక్ రిస్క్ పెరుగుతుందా?



గుడ్లు ఆరోగ్యకరమైన ఆహారం అనడంలో సందేహం లేదు, కానీ అవి గుండెకు మంచిదా కాదా అనే ప్రశ్నకు మనకు స్పష్టమైన సమాధానాలు లేవు. సాధారణ నమ్మకం ప్రకారం, గుడ్లు కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహారాల్లో ఇది ఒకటి. గుడ్లను పరిమితంగా మాత్రమే తినాలి. ఎందుకంటే కొలెస్ట్రాల్ గుండెకు హాని కలిగిస్తుంది, కాబట్టి పూర్తిగా నివారించాలి.

అయితే గుడ్లు మన గుండెకు ఏ మేరకు సురక్షితమో లేదా హానికరమో తెలుసుకోవడం ముఖ్యం. గుడ్లు తినడం నిజంగా మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందా లేదా అన్ని విషయం ఇక్కడ తెలుసుకుందాం.

**గుడ్లు చెడు కొలెస్ట్రాల్‌తో నిండి ఉందా?** గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుందనేది నిజం. ఇది కాకుండా, గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లలో ఫాస్ఫరస్, కాల్షియం, పొటాషియం మరియు మితమైన సోడియం ఉంటాయి. ఇందులో రాగి, అయోడిన్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం మరియు జింక్ ఉన్నాయి. గుడ్ల యొక్క విభిన్న పోషక కూర్పును పరిశీలిస్తే, గుడ్లు ఎలా తినాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**రోజుకు ఎన్ని గుడ్లు తినాలి?** శరీరానికి కావల్సిన పోషకాలను అందించడానికి రోజుకు ఒక గుడ్డు సరిపోతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. గుడ్ల సంఖ్య మాదిరిగానే, మీరు గుడ్లను ఎలా తినాలో తెలుసుకోవడం కూడా ముఖ్యం. గుడ్లు ఆమ్లెట్, ఉడికించిన, హాఫ్ బాయిల్ చేసి , కర్రీ చేసి తినగలిగే ఒక పదార్థం. గుడ్లు ఎలా తింటున్నామో.. అది మీ శరీరానికి ఎంత మేలు చేస్తుందో నిర్ణయిస్తుంది.

**వారానికి 5 గుడ్లు తినడం ఆరోగ్యానికి మంచిది:** గుడ్లు తినడం వల్ల రక్తపోటు, బ్లడ్ షుగర్ మరియు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు కనుగొన్నాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, ఒక గుడ్డు 78 కేలరీలను అందిస్తుంది మరియు పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటే, ఆహారంలో గుడ్లు ఉండటం వల్ల ఎటువంటి హాని ఉండదని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తినవచ్చా?** కొలెస్ట్రాల్ అధికంగా ఉండే గుడ్డు సొనలు, ఇప్పటికే అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి సిఫార్సు చేయబడవు. కానీ నిజం ఏమిటంటే గుడ్డు పచ్చసొనలో అత్యధిక పోషకాలు ఉంటాయి. ఇతర ఆహారాలు గుడ్డు సొనలు శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయని అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. అయినప్పటికీ, మధుమేహం వంటి గుండె ప్రమాదాన్ని ప్రభావితం చేసే ఇతర పరిస్థితులు ఇప్పటికే ఉన్నవారు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచకపోయినా, గుడ్డు సొనలు తీసుకోవడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గుడ్లు ఎలా తింటే ఆరోగ్యకరం?** సులభమైన వంట పద్ధతి పోషకాలను నిలుపుకుంటుంది మరియు తక్కువ కొలెస్ట్రాల్ ఆక్సీకరణకు దారితీస్తుంది. కాబట్టి ఉడికించిన గుడ్లు తినడానికి ఆరోగ్యకరమైన మార్గం. అదనపు ప్రయోజనం ఏమిటంటే ఈ విధంగా వండిన గుడ్లకు నూనె అవసరం లేదు. మీరు కూరగాయలు మరియు జున్నుతో ఆమ్లెట్ కూడా చేయవచ్చు.

# పప్పు రోజూ తింటే షుగర్ కంట్రోల్‌లో ఉండటమే కాదు, గుండెకు కూడా మంచిది..!



ఎన్ని కూరలున్నా.. పప్పుతో చేసిన వంటకాల స్పెషాలిటీనే వేరు. కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, బఠానీలు ఇలా ఏదైనా రుచి అద్భుతంగా ఉంటాయి. పప్పులు రుచిలోనే కాదు.. పోషకాల పరంగానూ గొప్పవే. పప్పుధాన్యాలలో కార్బోహైడ్రేట్స్, ఫైబర్, ఫోలేట్, ఐరన్, జింక్, క్యాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మన రోజూ డైట్‌లో పప్పుధాన్యాలు చేర్చుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** పప్పుధాన్యాలలో ప్రీబయోటిక్ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది, గట్ బ్యాక్టీరియాకు ఇంధనంలా పనిచేస్తుంది. ఇవి పేగుల కదలికలను మెరుగు పరుస్తాయి. పేగుల్లో బ్యాక్టీరియా పెరగటానికీ తోడ్పడతాయి. ఫైబర్ కొలొరెక్టర్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. పెద్దపేగు, ప్రొస్టేట్, జీర్ణాశయ, పాంక్రియాస్ క్యాన్సర్ల వంటి రకరకాల క్యాన్సర్ల నివారణకూ పప్పులు తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి..** పప్పులు రోజూరీ డైట్‌లో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పప్పులలో ఫొలెట్ సమృద్ధిగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. పప్పులలోని ఫోలేట్, ఐరన్, విటమిన్ బి1 పుష్కలంగా ఉండటం వల్ల గుటడం ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ పోషకాలకు హైపర్‌టెన్షన్, చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించే సామర్థ్యం ఉంది. పప్పుల్లో కొవ్వు తక్కువ. ఆ మాటకొస్తే కొలెస్ట్రాల్ అసలే ఉండదు. అందువల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

**రక్తంలో చక్కెరస్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయ్..** పప్పులలోని ఫైబర్, ప్రొటీన్‌లు ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. రక్తంలో గ్లూకోజు త్వరగా కలవకుండా చూస్తాయి. ఇలా గ్లూకోజును అదుపులో ఉంచుతాయి. పప్పుధాన్యాలలో గ్రైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది శక్తిని రక్తప్రవాహంలోకి పంపిణీ చేసే వేగాన్ని తగ్గిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచుతుంది.

**ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి..** పప్పుధాన్యాలు ప్రొటీన్ అద్భుతమూలం. ఒక కప్పు ఉడికించిన పప్పుల్లో సుమారు 230 కేలరీలు, 17.9 గ్రాముల ప్రొటీన్, 15.6 గ్రాముల పీచు, 0.8 గ్రాముల కొవ్వు ఉంటాయి. వీటితో అమైనో యాసిడ్స్.. ముఖ్యంగా లైసిన్ సైతం అందుతుంది. వీటిల్లోని ప్రొటీన్, అమైనో యాసిడ్స్ వీరికి ఎంతో మేలు చేస్తాయి.

**శక్తిని అందిస్తుంది..** పప్పులలో ఐరన్ అధికంగా ఉంటుంది, ఇది మీకు రోజంతా అవసరమైన శక్తిని అందిస్తుంది. ప్రత్యేకించి మీకు రక్తహీనత ఉంటే. ఎర్ర రక్త కణాలలో హిమోగ్లోబిన్, ఇది ఐరన్ నుంచి తయారవుతుంది, శరీరమంతా ఆక్సిజన్‌ను రవాణా చేయడానికి వీలు కల్పిస్తుంది. శరీరం ఐరన్‌ను సమర్థవంతంగా గ్రహించుకోవడానికి.. పప్పులో టమాటాలు, క్యాప్సికమ్ వంటి విటమిన్ సి రిచ్ ఫుడ్స్ వేసి తీసుకోండి.

**దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది..** రోజూ పప్పు తినడం వల్ల డయాబెటిస్, ఊబకాయం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పుధాన్యాలలో కార్డియోప్రొటెక్టివ్, యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు అనారోగ్యాల నుంచి రక్షిస్తాయి.

# డెంగ్యూ దోమలు ఎలా గుర్తించాలి?



డెంగ్యూ జ్వరం అత్యంత ప్రాణాంతకం. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ఏడెస్ ఈజిప్టి అనే ప్రత్యేక జాతి దోమ ఈ వ్యాధికి ప్రధాన వాహకం. ఈ దోమలు ఉష్ణ మండల ప్రాంతాల్లో అంటే వేడి ప్రాంతాల్లో ఏడాది పొడవునా జీవించి ఉంటాయి. ఈడిస్ ఈజిప్టి దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుంది. డెంగ్యు కేవలం మనుషులకే కాకుండా జంతువులకు కూడా వ్యాపిస్తుంది. అయితే, ఈ వ్యాధిని వ్యాప్తి చేసే దోమలను ఎలా గుర్తించాలి? ఈడిస్ ఈజిప్టి దోమను ఎలా గుర్తించాలి? వంటి విషయాలు చాలా మందికి తెలియవు.

**అసలింతకీ ఈడిస్ ఈజిప్టి దోమను ఎలా గుర్తించాలి?**

డెంగ్యూ దోమ ముదురు రంగులో ఉంటుంది. కాళ్లపై తెల్లటి మచ్చలు ఉంటాయి. ఛాతీలో వీణ తీగల వంటి మచ్చలు ఉంటాయి. ఈడిస్ ఈజిప్టి సాధారణ దోమల కంటే పరిమాణంలో చిన్నది. పొడవు 4 నుండి 7 మిల్లీమీటర్లు మాత్రమే ఉంటుంది. ఆడ దోమలు మగ దోమల కంటే పొడవుగా ఉంటాయి. ఈ దోమలు సాధారణంగా నీళ్లలో గుడ్లు పెడతాయి. పొదిగిన లార్వా ఆల్గే.. చిన్న నీటి జీవులు, మొక్కల కణాలను ఆహారంగా తింటాయి. ఈడిస్ ఈజిప్టి దోమలు శీతాకాలంలో జీవించలేవు. అందుకే ఈ దోమలు వేసవిలో లేదా వర్షాకాలంలో మాత్రమే గుడ్లు పెడుతుంటాయి.

డెంగ్యూ దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. ఇవి పగటిపూట చాలా చురుకుగా ఉంటాయి. సూర్యోదయం తర్వాత రెండు గంటల వరకు, అలాగే సూర్యాస్తమయానికి కొన్ని గంటల ముందు వరకు ఈ దోమ కుట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆడ దోమలు మాత్రమే మనుషులను కుడతాయి. ఈడిస్ ఈజిప్టి దోమలు సాధారణంగా చల్లని లేదా నీడ ఉన్న ప్రదేశాలలో ఉంటాయి. ఇవి ఇళ్ల లోపల అల్మారాల్లో, మంచం కింద ఎక్కువగా నివసించే అవకాశం ఉంది. ఈ దోమ సాధారణంగా చీలమండలు, మోచేతులు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా కుడుతుంటాయి.

**ఈడిస్ ఈజిప్టి దోమలను ఎలా నివారించాలంటే..**

ఇంటి లోపల లేదా మీ పరిసర ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలి.

మొక్కల కుండీల్లో నిల్వ నీరు ఉంటే మట్టి లేదా ఇసుకతో నింపాలి.

ఫుల్ స్లీవ్స్, లేత రంగు దుస్తులు ధరించాలి.

ఇళ్ల తలుపులు, కిటికీలను వీలైనంత వరకు మూసి ఉంచండి.

దోమల నివారణ క్రీములు, కాయిల్స్, దోమతెరలను క్రమం తప్పకుండా వినియోగించాలి.

## బ్రెయిన్ షార్ప్‌గా పనిచేయాలంటే మీ ఆహారంలో ఇది తప్పక ఉండాల్సిందే



చీజ్ అంటే ఇష్టపడని వారుండరు. చీజ్‌లో ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రుచితోపాటు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శాండ్‌విచ్‌లు, పిజ్జా, బర్గర్‌లు, పాస్తా మొదలైన స్నాక్స్‌లో చీజ్‌ను అధికంగా ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చీజ్‌లో కాల్షియం, కొవ్వు, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి.

అలాగే దీనిలో జింక్, ఫాస్ఫరస్, రిబోఫ్లావిన్‌లతో పాటు విటమిన్ ఎ, బి12 అధిక మొత్తంలో ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. చీజ్ వంటి పలురకాల పాల ఉత్పత్తులు దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. చీజ్ అనేది కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మూలం. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

జపాన్ సైటింస్టులు తాజా అధ్యయనాల ప్రకారం.. జున్ను తినడం వల్ల చిత్తవైకల్యం వంటి పలు రకాల మెదడు రుగ్మతల నివారించవచ్చని పేర్కొన్నారు. 65 అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 1,500 మంది వ్యక్తుల జీవనశైలి, ఆహారపు అలవాట్లపై అధ్యయనం చేసిన తర్వాత చీజ్ క్రమం తప్పకుండా తినే వారి మెదడు ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు కనుగొన్నారు.

న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం జున్ను-మెదడు ఆరోగ్యానికి మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించింది. జున్ను తినడం ఆరోగ్యానికి మేలు చేస్తున్నప్పటికీ దీన్ని తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయని హెచ్చరించింది.

కల్తీ సాఫ్ట్ చీజ్‌లు మార్కెట్లో అధికంగా లభిస్తున్నాయి. ముఖ్యంగా పాశ్చరైజ్ చేయని లేదా పచ్చి పాలతో తయారు చేసినట్లయితే ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

## ఉదయం చేసిన టీని పదే పదే వేడి చేసి తాగుతున్నారా?



ఏ టీ అయినా తయారు చేసిన వెంటనే తాగితే ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, ఒకసారి చేసిన టీ ని మళ్లీ మళ్లీ మరగబెట్టి చాలా సమయం తరువాత తాగితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది ఉదయం లేవగానే బ్రష్ చేసి, ఆ వెంటనే టీ తాగుతారు. మరికొందరు నిద్ర లేవడం లేవడంతోనే టీ, కాఫీ తాగుతారు. గతంలో టీ, కాఫీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు గ్రీన్ టీ, బ్లూ టీ, లెమన్ టీ అని రకరకాల టీలు అందుబాటులోకి వచ్చాయి. టీ ఎలా ఉన్నా.. తయారు చేసిన వెంటనే తాగకపోతే ఆరోగ్యానికి ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. కొందరైతే.. టీని ఉదయం తయారు చేసి.. సాయంత్రం వరకు మళ్లీ మళ్లీ మరగబెట్టి అదే తాగుతుంటారు. అయితే, ఇలా తాగొద్దని చెబుతున్నారు

టీ చల్లారిన తర్వాత మళ్లీ మళ్లీ వేడి చేసి తాగడం వలన శరీరానికి హానీ కలుగుతుంది. మూడు నాలుగు గంటల ముందు వేడి చేసిన టీ తాగితే.. శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

అలాగే, టీ మొదట్లో ఉన్న రుచికరంగా, తాజాగా ఆ తరువాత ఉండదు.

టీ ని పదే పదే వేడి చేయడం వల్ల అందులోని పోషకాలన్నీ తొలగిపోతాయి. కోల్డ్ టీ బ్యాక్టీరియాను సృష్టిస్తుంది. టీ ని ఎంత ఎక్కువసేపు నిల్వ ఉంచితే.. అంత బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది శరీరానికి చాలా హానీకరం.

పాలతో తయారు చేసే టీలో ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుంది. వేడి చేసిన ప్రతిసారీ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. వేడి చేసిన తరువాత మళ్లీ చల్లగా అయ్యే వరకు ఉంచి తాగొద్దు.

అవసరం అయితే, 15 నిమిషాల తరువాత ఒకసారి మాత్రమే వేడి చేయొచ్చు. కానీ, 3, 4 గంటల తరువాత వేడి చేసి తాగితే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు.

చల్లటి టీ తాగడం వల్ల శరీరంలో అనేక సమస్యలు వస్తాయి. ఉదాహరణకు గ్యాస్, గుండెల్లో మంటల, కడపు నొప్పి, విరేచనాలు, వాంతుల సమస్య కలుగొచ్చు.

# ఎలాంటి రోగాలైనా నయం కావాలంటే.. ఈ జ్యూస్ ఒక్కటి తాగండి !



మారిన లైఫ్ స్టైల్, ఆహారపు అలవాట్ల కారణంగా తొందరగా వ్యాధులకు గురవుతున్నారు. తీసుకునే ఆహారంలో తగిన విధంగా పోషకాలు లేకపోవడంతో, తీపి పదార్థాలు ఎక్కువగా ఉండటంతో ఇమ్యూనిటీ లోపిస్తుంది. దీంతో అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. మనం తీసుకునే ఫుడ్ పైనే హెల్త్ ఆధారపడి ఉంటుంది. ఆహారంలో శరీరానికి అవసరయ్యే విటమిన్స్, మినరల్స్, పోషకాలు, ఫైబర్ వంటికి లేకపోతే.. గ్యాస్, అజీర్తి, మల బద్ధకం, బీపీ, షుగర్, గుండె సమస్యలు, అధిక బరువు వంటి దీర్ఘకాలిక సమస్యలు కూడా వస్తున్నాయి. దీంతో ఆస్పత్రుకలు క్యూ కడుతున్నారు. అదే ముందు నుంచి తగిన జాగ్రత్తలు తీసుకుంటే.. రోగాలకు దూరంగా ఉండొచ్చు. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టాలంటే.. హెూమ్ రెమిడీస్ ని కూడా ఫాలో అవ్వొచ్చు. ఇంట్లో సులభంగా లభ్యమయ్యే పదార్థాలన పదార్థాలతోనే హెల్దీ జ్యూస్ తయారు చేసుకోండి. పుదీనా, కొత్తిమీరతో తయారు చేసుకునే జ్యూస్ తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఈ జ్యూస్ ని ఎలా తయారు చేసుకోవాలంటే:** గుప్పెడు కొత్తిమీర, గుప్పుడె పుదీనా, కొద్దిగా తులసి ఆకులను బాగా శుభ్రంగా కడిగి, ఓ మిక్సీ జార్ లోకి తీసుకోవాలి. వీటిలో తగిన మోతాదులో నీళ్లను పోసి మెత్తని పేస్ట్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఈ జ్యూస్ ని వడకట్టి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో నిమ్మకాయ రసాన్ని కలుపుకోవాలి. అంతే పుదీనా-కొత్తిమీర జ్యూస్ సిద్ధం.

**పుదీనా-కొత్తిమీర జ్యూస్ ప్రయోజనాలు:**

శరీరంలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. సీజనల్ వ్యాధులకు రాకుండా ఉంటాయి. బరువు తగ్గొచ్చు. డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది. రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు. కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపులో నొప్పి, మల బద్ధకం సమస్యలు తగ్గుతాయి. తొందరగా ఆకలి వేయనివ్వదు. యాక్టీవ్‌గా ఉంటారు. శరీరంలోని వ్యర్థాలు, మలినాలు బయటకు పోతాయి. జుట్టు సమస్యలు తగ్గుతాయి. చర్మం కాంతి వంతంగా తాయరవుతుంది.

అయితే కొంత మందికి ఈ జ్యూస్ పడకవచ్చు. వాంతులు కూడా అవ్వొచ్చు. అలాంటి వారు ఈ జ్యూస్ కి దూరంగా ఉండవచ్చు.

# ఎప్పుడెప్పుడు మంచినీరు తాగితే ఏంటి ప్రయోజనం?



నిర్దుష్ట సమయాల్లో మంచినీరు త్రాగితే, అది పూర్తి ప్రయోజనాలను ఇస్తుంది. మంచినీరు త్రాగడానికి సరైన సమయాలు ఏమిటో తెలుసుకుందాము. రాగి పాత్రలో రాత్రిపూట ఉంచిన నీటిని ఉదయాన్నే తాగితే మలబద్ధకం నుండి ఉపశమనం లభించి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు త్రాగడం వల్ల కండరాలు, కొత్త కణాలు ఏర్పడతాయి.

స్నానం చేసిన వెంటనే నీరు త్రాగడం వల్ల అధిక రక్తపోటు సమస్య వదిలించుకోవచ్చు. భోజనానికి 1 గంట ముందు, భోజనానికి 1 గంట తర్వాత నీరు త్రాగడం మంచిది. పడుకునే ముందు అర గ్లాసు నీళ్లు తాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. నీటిని సరిగ్గా తాగడం వల్ల శరీరంలో జీవక్రియ పెరుగుతుంది, ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది

ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం వల్ల బహిష్టు, క్యాన్సర్, డయేరియా, మూత్ర సంబంధిత సమస్యలు, క్షయ, వాత, తలనొప్పి, కిడ్నీ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

## మీ షాంపూలో ఈ పదార్థాలు ఉన్నాయా.. అయితే జుట్టు రాలిపోవడం ఖాయం!



జుట్టు అంటే ఇష్టం ఉండని వారు ఎవరు ఉంటారు చెప్పండి.. ఆడవారికైనా.. మగవారికైనా జుట్టు అంటే చాలా ఇష్టం. జుట్టు ఉంటేనే మరింత అందంగా.. ఆకర్షణీయంగా కనిపిస్తారు. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ఆందోళన, నిరాశ కారణంగా జుట్టు బాగా ఊడిపోతుంది. దీంతో మరింత ఆందోళన పడుతున్నారు యువత. జుట్టును కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. అయితే జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే వారానికి రెండు సార్లు అయినా తలస్నానం చేయాలి. ఇప్పుడు కుంకుడు రసాన్ని ఎవరు ఉపయోగిస్తున్నారు. అందరూ షాంపూలపైనే ఆధారపడుతున్నారు.

షాంపూలో పారబెన్స్ ని ఉపయోగిస్తారు. షెల్ఫ్ లైఫ్ ని పొడిగించడానికి యూజ్ చేస్తారు. ఇది జుట్టు రాలడాన్ని చేయడమే కాకుండా హార్మోన్ల సమతుల్యతని కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి మీరు వాడే షాంపూ ఇది లేకుండా చూడండి.

**సిలికాన్లు:** హెయిర్ కి సిల్క్ నెస్, సాఫ్ట్ నెస్ ని ఇవ్వడం కోసం సిలికాన్లను షాంపూలో వాడతారు. ఇది ఉపయోగించినప్పుడు జుట్టు తాత్కాలికంగా షైనీగా కనిపిస్తుంది. కానీ వాడే కొద్దీ జుట్టు బలహీనమైపోతుంది.

**ఫ్రాగ్రెన్స్:** చాలా వరకు షాంపూలు అన్నీ సువాసనను కలిగి ఉంటాయి. అంటే అందులో రసాయనాలు కలిపారన్న విషయం గుర్తించుకోవాలి. ఇలాంటి ఉన్నవి వాడితే అలర్జీలు రావడమే కాకుండా.. జుట్టు కూడా రాలిపోతుంది.

**ఫార్మాల్డిహైడ్:** ఫార్మాల్డిహైడ్ అనేది ప్రిజర్వేటివ్ ఉండటం కోసం యూజ్ చేస్తారు. షాంపూలో డయాజోలిడినల్ యూరియా వంటి బ్యాక్టీరియాను నివారించడానికి దీన్ని ఉపయోగిస్తారు. దీని వల తలపై చికాకుగా ఉంటుంది. జుట్టు కూడా ఊడిపోతుంది.

**సల్ఫేట్:** సల్ఫేట్ గురించి చాలా మందికి తెలుసు. షాంపూలో దీన్ని యూజ్ చేస్తారు. దీని వల్ల కూడా నురుగ బాగా వస్తుంది. కానీ సల్ఫేట్ వాడకం వల్ల జుట్టును పొడిగా, పెళుసుగా చేస్తుంది. సల్ఫేట్ ఉన్న షాంపూని వాడటం వల్ల జుట్టు క్రమేణా బలహీన పడిపోతుంది. అలాగే జుట్టు కూడా రాలిపోతుంది.

# ఏ పి జె యూ అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం

విజయవాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీజేయూ) అనకాపల్లి జిల్లా శాఖకు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ దిగువ పేర్కొన్న కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసుదేవ నాయుడు నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటన పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ఏపీజే యూ కన్వీనర్ గా వున్న ఎం వి ఆర్ కన్న అప్పారావు ని గౌరవాధ్యక్షులుగా,పి ఎం మోహనరావు అధ్యక్షులుగా (అనకాపల్లి), కే సుబ్బారావు కార్యదర్శిగాను (నర్సీపట్నం) బిఎ నాయుడు ఉపాధ్యక్షులు (మాడుగుల) మల్లా ఉపాధ్యక్షులుగాను (అచ్చుతాపురం), బి మోహన్ సంయుక్త కార్యదర్శి (అనకాపల్లి ),మజ్జి గణేష్, కోశాధికారి (అనకాపల్లి )ఎం శ్రీనివాస్ (గోల్కొండ నర్సీపట్నం )వి కే మహేష్, (అనకాపల్లి )డి ఫణికుమార్ (పరవాడ)డి ఎం నాయుడు (మునగపాక యలమంచిలి ) లు అనకాపల్లి జిల్లాకి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధ్రువీకరిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవనాయుడు ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచ్చేయాలని, అలాగే అక్టోబర్ 1 వతేదీ 2023 నుండి సెప్టెంబర్ 30 వతేదీ 2025 వరకు కొనసాగే ఈ కార్యవర్గ సభ్యులు తమ రెండేళ్ల పదవికాలంలో యూనియన్ ని పటిష్టపరచ్చేందుకు కృషిచేయ్యటంతోపాటు, యూనియన్ గౌరవప్రతిష్టలకు భంగం కల్గించరాదనీ,ఒక వేళ అలా ప్రవర్తించిన వారిని బైలా ప్రకారం సంక్రమించిన అధికారంతో కార్యవర్గం నుండి తొలగించే హక్కు ఉందన్నారు.ఈ సందర్భంగా వాసుదేవ నాయుడు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈ నూతన కార్యవర్గానికి ఎ పి జే యూ ప్రధాన కార్యదర్శి టి. పార్ధసారధి, ఫౌండర్ సభ్యులు మరియు ఆల్ ఇండియా న్యూస్పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్ర రావు లు కూడా అభినందనలు తెలియచేసారు. నూతనంగా ఏర్పడిన జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లాకి ఎంపిక కావటం హర్షనీయమని, ప్రతి సభ్యులు, కార్యవర్గ సభ్యులు నిబద్ధతగా పనిచేసి సాటి జర్నలిస్తుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

# సీనియర్ హిందీ జర్నలిస్ట్ కెవి శర్మను హిందీ సాహిత్య భారతదేశం సత్కరించింది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని శ్రీకృష్ణ విద్యా మందిరంలో హిందీ సాహిత్య భారతీయ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నగరంలోని సీనియర్ పాత్రికేయులు కె.వి.శర్మకు శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హిందీ సాహిత్య భారతి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మరియు ఉత్తరప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి డా.వీంద్ర శుక్లా, ఆంధ్రప్రదేశ్ ప్రముఖ సాహితీవేత్త డా.శ్రీకృష్ణబాబు ఆచార్య, డా.శ్రీమతి పి.కె.జయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హిందీ భారత సాహిత్య విభాగం, డా. చిట్లనిర్మలా దేవి. హాజరు!

# విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం చేస్తారా?: టీఎస్‌పీఎస్సీపై హైకోర్టు సీరియస్




హైదరాబాద్: పోటీ పరీక్షలో బయోమెట్రిక్ అమలు చేయడం వల్ల ఇబ్బందేంటని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని హైకోర్టు ప్రశ్నించింది. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-ప్రిలిమ్స్ రద్దుపై హైకోర్టు డివిజన్ బెంచ్‌లో మంగళవారం విచారణ జరిగింది. టీఎస్‌పీఎస్సీ వేసిన అప్పీల్‌పై విచారణను హైకోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదా వేసింది.

బయోమెట్రిక్ అమలు చేయడం వల్ల ఇబ్బందేంటని టీఎస్‌పీఎస్సీని ప్రశ్నించింది హైకోర్టు. గతంలో అలా అమలు చేసిన పరీక్షల వివరాలను తెలపాలని ఆదేశించింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లుగా బయోమెట్రిక్ ఎందుకు అమలు చేయడం లేదు? అని టీఎస్‌పీఎస్సీని నిలదీసింది.

మీ నోటిఫికేషన్ మీరే అమలు చేయకపోతే ఎలా? ఒకసారి పరీక్ష రద్దయ్యాక మరింత జాగ్రత్తగా ఉండాలి కదా? నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత టీఎస్‌పీఎస్సీకి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. అభ్యర్థుల భవిష్యత్తు, టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారాయని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు విచారణను మధ్యాహ్నం 2:30కు వాయిదా వేసింది.

# సముద్రంలోనే తేలియాడే కంచెను ఏర్పాటు చేసిన చైనా!



పక్క దేశాల్లోని ప్రాంతాలను తనవిగా చూపడం, వాటికి కొత్త పేర్లు పెట్టడం, వాటికి సమీప చైనా గ్రామాల్లోకి భారీ ఎత్తున చైనీయులను తరలించడం, ఇళ్లు నిర్మించడం, ఆ తర్వాత వేరే దేశాల ప్రాంతాలను తనవిగా చూపుతూ కొత్త మ్యాపులను విడుదల చేయడం.. ఇదీ గత కొన్నేళ్లుగా చైనా వరుస. పక్క దేశాలను ఆక్రమించడమే పనిగా పెట్టుకున్న చైనా సామ్రాజ్యవాదంతో చెలరేగిపోతోంది.

ఇలాగే భారత్, నేపాల్, భూటాన్, తైవాన్, వియత్నాం, జపాన్, ఫిలిప్పీన్స్, తదితర దేశాలకు చెందిన ప్రాంతాలు, దీవులు, సముద్ర జలాలు తనవని చెబుతూ చైనా దురాగతానికి పాల్పడుతోంది. అలాగే దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనంటూ ఆ తీర దేశాలతో ప్రతిసారీ కీచులాటకు దిగుతోంది. భారీ ఎత్తున యుద్ధ నౌకలు, టోర్పెడోలు, జలాంతర్గాములను పంపి ఆ దేశాలను భయపెడుతోంది. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ న్యాయస్థానం హెచ్చరికలను సైతం చైనా పెడచెవిన పెడుతోంది.

ఇప్పుడు మరో దుశ్చర్యకు చైనా పాల్పడింది. ఏకంగా దక్షిణ చైనా సముద్రం మొత్తాన్ని తన ఏలుబడిలోకి తెచ్చుకోవడానికి సాహసించింది. ఇందులో భాగంగా దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేసింది.

బాజో డె మాసిన్ లోక్ ఆగ్నేయ ప్రాంతంలో చైనా కంచె వేసినట్టు ఫిలిప్పీన్స్ వెల్లడించింది. ఇక్కడ ఉన్న సముద్ర దిబ్బల వైపు తమ చేపల వేట పడవలు రాకుండా ఉండటానికే ఇలా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల తమ జాలర్ల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది.

కాగా బాజో డె మాసిన్ లోక్ అనేది దక్షిణ చైనా సముద్రంలోని ఓ వ్యూహాత్మక దిబ్బ. ఇక్కడ చేపలు సమృద్ధిగా లభిస్తాయి. ఫిలిప్పీన్స్ ద్వీపం లూజోన్ కు 200 కిలోమీటర్ల దూరంలోనే ఇది ఉంది. చైనీయులు ఈ ప్రాంతాన్ని హువాంగ్ యాండావ్ అని వ్యవహరిస్తున్నారు. దక్షిణ చైనా సముద్రంలోని వివాదాస్పద ప్రాంతాల్లో ఇది కూడా ఒకటి. ఈ ప్రాంతాన్ని చైనా తనదిగా చెబుతోంది.

దీంతో చైనా వ్యవహారశైలిపై ఇరుగుపొరుగు దేశాలు కయ్యిమంటున్నాయి. వివాదాస్పద స్థలంలో తమ చేపల వేట పడవలు రాకుండా ఉండటానికే చైనా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిందని ఫిలిప్పీన్స్ తీవ్ర విమర్శలు చేసింది. ఈ మేరకు ఫిలిప్పీన్స్ కోస్టుగార్డ్ ప్రతినిధి జైటర్రేలా ట్విటర్ లో చైనా వ్యవహార శైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

సాధారణ సముద్ర గస్తీలో భాగంగా తమ దేశ కోస్టుగార్డు ఈ తేలియాడే కంచెను గుర్తించిందని ఫిలిప్పీన్స్ తెలిపింది. ఈ కంచె పొడవు దాదాపు 900 అడుగుల పైనే ఉందని పేర్కొంది. చైనా చేసిన ఈ పనిని ఫిలిప్పీన్స్ కోస్టుగార్డ్, బ్యూరో ఆఫ్ ఫిషరీస్ అండ్ ఆక్వాటిక్ రిసోర్స్ ఖండిస్తున్నట్టు తెలిపింది.

చేపల వేటకు వెళ్లిన తమ నౌకలను చైనా బోట్లు 15 సార్లు రేడియోసెట్ లో హెచ్చరించాయని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. సముద్ర చట్టాలను చైనా ఉల్లంఘిస్తోందని మండిపడింది. తమ నౌకలో మీడియా సిబ్బంది ఉన్నారని తెలుసుకొని చైనా నౌకలు అక్కడి నుంచి నిష్క్రమించాయని వెల్లడించింది.

ఫిలిప్పీన్స్ ఆరోపణలపై ఆ దేశ రాజధాని మనీలాలో ఉన్న చైనా దౌత్యకార్యాలయం స్పందించలేదు. చైనా మాత్రం ఆ ఆరోపణలను ఖండించింది. ఫిలిప్పీన్స్ రాజకీయ ఆరోపణల కోసం తప్పుడు సమాచారాన్ని వాడుకుంటోందని చైనా పేర్కొనడం గమనార్హం. ఈ ఆరోపణలు పూర్తిగా ఆధారహితమని స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా ప్రతినిధి మావో నింగ్ ఒక ప్రకటన జారీ చేశారు.

మరోవైపు చైనాకు చెందిన భారీ పడవలు ముందస్తుగానే తమపై నిఘా వేశాయని ఫిలిప్పీన్స్ మత్స్యకారులు ఆరోపిస్తుండటం గమనార్హం. తాము ఆ ప్రాంతానికి వెళ్లిన సమయంలో చైనా పడవలు తేలియాడే కంచెను అక్కడ వేస్తున్నట్లు తెలిపారు.

# వైజాగ్ లో మరో క్రికెట్ స్టేడియం... !




ఈ ఏడాది క్రికెట్ "ప్రపంచ కప్ - 2023"కు ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యలో బీసీసీఐ దూకుడు మీదుంది. ఇప్పటికే గోల్డెన్ టికెట్ అంటూ సరికొత్త ఆహ్వానాలను క్రియేట్ చేసిన బీసీసీఐ... మరోపక్క దేశవ్యాప్తంగా క్రికెట్ కున్న ఆధారణ నేపథ్యంలో కొత్త కొత్త అంతర్జాతీయ స్టేడియంల నిర్మాణాలకు ప్లాన్ చేస్తుంది. ఈ సమయంలో వైజాగ్ లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను తీసుకురాబోతుంది!

అవును... వైజాగ్ లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ హామీ ఇచ్చింది. ఇప్పటికే కొన్ని అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లు జరిగే విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ స్టేడియంను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు బీసీసీఐ ఇస్తున్న ప్రాధాన్యత స్వల్పం. ఈ నేపథ్యంలో బీసీసీఐ కార్యదర్శి జై షా కీలక ప్రకటన చేశారు.

వైజాగ్ లో కొత్త అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బీసీసీఐ కార్యదర్శి జై షా హామీ ఇచ్చారు. గోవాలో జరిగిన బీసీసీఐ 92వ వార్షికోత్సవ సమావేశంలో జై షా.. ఈ మేరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) పెద్దలకు ఈ హామీ ఇచ్చారు. బీసీసీఐ వార్షికోత్సవ సమావేశానికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శరత్ చంద్రారెడ్డి, సెక్రటరీ గోపినాథ్ రెడ్డి, ట్రెజరర్ ఎ.వి. చలం హాజరయ్యారు.

ఈ సందర్భంగా... ఆంధ్ర క్రికెట్ కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి బీసీసీఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ, సెక్రటరీ జై షా, ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లా తదితరులతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పెద్దలు చర్చించారు. ఈ నేపథ్యంలోనే త్వరలో విశాఖపట్నంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించడానికి హామీ ఇచ్చినట్లు ఏసీఏ పెద్దలు వెల్లడించారు.

కాగా... ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో 30 ఎకరాల్లో, సుమారు 450 కోట్లు పెట్టి వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. శివుడి శిరస్సుపై ఉన్న నెలవంక రూపంలో స్టేడియం రూఫ్ లను.. ఇక ఫ్లడ్ లైట్లను త్రిశూలం ఆకారంలో రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో త్వరలో విశాఖలో కూడా మరో నూతన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి హామీ వచ్చింది!

# నేడు జైపూర్ 'రగ్ ఉత్సవ్ 2023' ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో ప్రఖ్యాతి గాంచిన జైపూర్ రగ్స్ వార్షిక 'రగ్ ఉత్సవ్ 2023' ను ఈనెల 27 వ తేదీన ప్రారంభించనున్నట్లు జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఈ సంవత్సరం రగ్ ఉత్సవ్ వినియోగదారులకు అసాధారణమైన అనుభవాన్ని అందిస్తుందన్నారు. ప్రత్యేక తగ్గింపులు, నేత కార్మికులతో ఇంటరాక్టివ్ సెషన్‌లు, జేఆర్ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్లు ఉన్నాయన్నారు. ధుర్రీస్, హ్యాండ్ టఫ్టెడ్, హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్ నాటెడ్, మంచాహ్ కలెక్షన్‌పై ప్రత్యేకమైన తగ్గింపు కలదన్నారు. మొదటిసారి జైపూర్ రగ్గుల నుంచి ప్రశంసలు పొందిన మంచాహ్ సేకరణ ప్రత్యేక తగ్గింపు ధరలలో అందుబాటులో ఉందన్నారు.

జైపూర్ రగ్స్ నైపుణ్యం కలిగిన నేత కార్మికులతో పరస్పర చర్య కోసం వినియోగదారులకు ఆహ్వానం పలుకుతోందన్నారు. జైపూర్ రగ్స్ స్టోర్‌లలో మీరు కూడా రగ్గు తయారీ కళలో మునిగిపోవచ్చన్నారు. గ్రామీణ కళాకారుల నిపుణుల మార్గదర్శకత్వంలో టఫ్టింగ్ కూడా ప్రయత్నించవచ్చన్నారు. విభిన్న రగ్ కేటగిరీలలో కస్టమర్లకు 10 నుంచి 80 శాతం వరకు తగ్గింపు కలదన్నారు. 2500 ఏళ్ల నాటి చేనేత సంప్రదాయాలను ఉపయోగించి తయారు చేసిన రగ్గులను రాయితీ ధరలకు సొంతం చేసుకుని, ఆ పని చేస్తూనే మేలు చేయడం అరుదైన ఘట్టం అన్నారు.

# జిల్లాలో రౌడీషీటర్ల కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీస్ కార్యాలయంలో రౌడీ షీటర్లు వివిధ నేరాలకు పాల్పడిన వ్యక్తుల యొక్క కేసులను సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కేసులు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో నేరాభియోగపత్రాలు సమర్పించి నిందితులకు బెయిల్ రాకుండా చూడాలి, బెయిల్ పై ఉండి మరల నేరానికి పాల్పడితే బెయిల్ రద్దుకు స్థానిక కోర్టుకు సమర్పించాలి. అంతేకాకుండా కఠిన శిక్షలు త్వరితగతన పడేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో అనుసంధానమై విచారణలో ఉన్న కేసులు త్వరితగతిన శిక్షలు పడేటట్లు, పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

వివిధ నేరాల్లో చురుకుగా ఉన్న రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ప్రతివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, జీవనాధారం కోసం ఏం పని చేస్తున్నారు, కుటుంబ నేపథ్యం తదితర విషయాలను విచారించి, మంచి నడవడిక తో ఉండాలని హెచ్చరించి, వారిపై పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కఠిన చర్యలు తీసుకొనబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, ఎస్సై ప్రసాద్ మరియు జిల్లావ్యాప్తంగా డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇచ్చిన సర్పంచ్ చింతకాయల



పరవాడ,(విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీలో పారిశుద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన సర్పంచ్ సుజాత ముత్యాలు మంగళవారం అదనపు సిబ్బందితో గ్రామంలో ఉన్న డ్రైనేజీ పనులను దగ్గరుండి పూర్తి చేయించారు.

ఈ కార్యక్రమం లో మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రమ్‌లో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. మంగళవారం ఉదయం శ్రవణనక్షత్రాన్ని పురస్కరించుకుని దేవలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజా మన్నే, భక్తులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ పాలెం లో మెడికల్ క్యాంపు నిర్వహించాలి




పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామంలో డెంగ్యూ , టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అనకాపల్లి జిల్లా ఐద్వా అధ్యక్షురాలు పి మాణిక్యం జిల్లా జాయింట్ సెక్రెటరీ డి వరలక్ష్మి ఆర్ లక్ష్మి గ్రామంలో మంగళవారం పర్యటన చేశారు. గ్రామంలో ప్రజలు జ్వరాలతో బాధపడుతూ ఉన్నారని ప్రభుత్వం స్పందించి మెడికల్ క్యాంపు నిర్వహించాలని గ్రామ ప్రజలకు సరైన వైద్యం అందించాలని ప్రతి కుటుంబం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని మంచి మెడిసిన్ ఇవ్వాలని ఐద్వా మహిళా సంఘం గా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే స్పెషల్ బ్రాంచ్ కూడా దించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకాయల దేవి, చింతకాయల లక్ష్మి, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న రౌడీషీటర్ల కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీస్ కార్యాలయంలో రౌడీ షీటర్లు వివిధ నేరాలకు పాల్పడిన వ్యక్తుల యొక్క కేసులను సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కేసులు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో నేరాభియోగపత్రాలు సమర్పించి నిందితులకు బెయిల్ రాకుండా చూడాలి, బెయిల్ పై ఉండి మరల నేరానికి పాల్పడితే బెయిల్ రద్దుకు స్థానిక కోర్టుకు సమర్పించాలి. అంతేకాకుండా కఠిన శిక్షలు త్వరితగతన పడేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో అనుసంధానమై విచారణలో ఉన్న కేసులు త్వరితగతిన శిక్షలు పడేటట్లు, పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

వివిధ నేరాల్లో చురుకుగా ఉన్న రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ప్రతివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, జీవనాధారం కోసం ఏం పని చేస్తున్నారు, కుటుంబ నేపథ్యం తదితర విషయాలను విచారించి, మంచి నడవడిక తో ఉండాలని హెచ్చరించి, వారిపై పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కఠిన చర్యలు తీసుకొనబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, ఎస్సై ప్రసాద్ మరియు జిల్లావ్యాప్తంగా డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ కి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పంచదార్ల గ్రామంలో రాంబిల్లి టీడీపీ మండలాధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్ బాబు) ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా సోమవారం నాడు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు, యువకులు భారీ ఎత్తున పాల్గొని చంద్రబాబుపై తమకి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దిన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై గ్రామ స్థాయిలో ఉన్న సామాన్య ప్రజలకు కూడా చాలా నమ్మకం ఉందని,ఎవరినైనా అరెస్టు చేసి జైల్లో పెడితే వాళ్ళు చేసిన తప్పులు బయటకు వస్తాయని, కానీ నారా చంద్రబాబు నాయుడును రిమాండ్ కు పంపడం వల్ల ఆయన చేసిన మంచి పనులను గ్రామ స్థాయిలో ఉన్న యువతతో పాటుగా మహిళలు ప్రతీ ఒక్కరికీ వివరిస్తున్నారని, నేటి నుంచి ఇదే విధంగా ప్రతీ రోజూ రాంబిల్లి మండలంలో అన్ని గ్రామాలలోనూ కూడా నుంచి ర్యాలీలు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కసిరెడ్డి అప్పలస్వామి నాయుడు (ప్రసాద్), గ్రామ మహిళలు యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరకు రైతుకు న్యాయం చేయాలి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గం గోవాడ చక్కెర కర్మగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. టన్నుకు రూ.4,500 చొప్పున చెల్లించాలని కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో చెరకు రైతలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించారు.

## సామూహికంగా మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం శివారు పి. ఎస్. పేట బ్రాహ్మణ వీధిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో 132వ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వేద పండితులు ఆధ్వర్యంలో భక్తులు చే సామూహికంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వేకువ జాము నుండి స్వామి వారికి సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకములు నిర్వహించినట్టు ఆలయ చైర్మన్, బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుల్లేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు.

## పిడుగుపాటుకు ఒకరి మృతి

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన వైసీపీ నేత పోతల అచ్చిబాబు(50) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. అచ్చిబాబు పొలంలో పశువులు మేపుతుండగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా పిడుగు పడటంతో పొలంలోనే అచ్చిబాబు కుప్పకూలిపోయాడు. స్థానికులు చోడవరం ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోయింది.

## భస్మ సహిత చందన అలంకరణలో వినాయకుడు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవంలో 9 వరోజు మంగళవారం స్వామివారు భస్మ సహిత చందన అలంకరణ లో కార్యసిద్ధి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు చలపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పెదరామ స్వామి ఆలయంలో ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ వినాయక నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా పట్టణంలోని గవరపాలెం సంతబయలు వద్ద మంగళవారం శ్రీ పెదరామ స్వామి ఆలయంలో ప్రజలందరు ఈ ఏడాది ఆర్థిక కష్టాలు తొలగి అష్ట ఐశ్వర్యాలు కలిగి సుఖంగా జీవించాలనే ఆకాంక్షతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి గణపతి హెూమాన్ని అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హెూమంలో వినాయకునికి ఇష్టమైన జామ, వెలంకాయలు తదితర పూజాదికాలతో ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో హెూమం జరిపారు. రత్నాకర్ పూర్ణాహుతితో యాగాన్ని పరిసమాప్తి చేశారు. గణపతి నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా కొత్తూరు సిరసపల్లి వద్ద శ్రీ చింతామణి దత్త గణపతి ఆశ్రమంలో నెలకొల్పిన వినాయకుడిని అనకాపల్లి వైసిపి పార్లమెంటు పరిశీలకులు ఈ దాడి రత్నాకర్ గారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాటి చిన రాజారావు 80 ఇంచార్జ్ కొణతాల భాస్కర్, మల్ల రాజా, బొడ్డేడ శంకరరావు, కోరుబిల్లి ఆరుద్ర, పెంటకోట చిన్న, కర్రీ నారాయణరావు,వామాల కాశి, సాలాపు నాగేంద్రబాబు, ఇంటి త్రినాథ్, నందవరపు కుమార్, డీ.జే నాయుడు, మల్ల శ్రీను, పెదకంశెట్టి పూర్ణచంద్రరావు, సూరిశెట్టి ఉమామహేశ్వరావు, కర్రీ లక్ష్మీనారాయణ, పథకం శెట్టి సంతోష్, కర్రీ చక్రవర్తి, ఆడారి గంగాధరరావు, కొణతాల వాసు, సూరిశెట్టి వంశీ, పెంటకోట చంద్ర, మొల్లేటి రాధా, గోపి, భాను, అచ్చుత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఉత్తరాంధ్ర భక్తుల చిరకాల డిమాండ్

**శ్రీకాకుళం:** ఉత్తరాంధ్ర భక్తుల చిరకాల డిమాండ్ నెరవేరిందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు ఆనందం వ్యక్తం చేశారు. విశాఖపట్నం - వారణాసి మధ్య తొలి రైలుకు ఆమోదం లభించిందని ప్రకటించారు. ఈ మేరకు రైల్వేశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఆయన ఢిల్లీ నుంచి మంగళవారం సందేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ... ప్రతి హిందువు జీవితంలో ఒక్కసారైనా కాశీ విశ్వనాథుని దర్శించుకోవాలని ఆశ పడుతుంటారని తెలిపారు. అయితే నేరుగా రాకపోకలు సాగించే రైళ్లు లేకపోవడం.. భువనేశ్వర్ లేదా రాయపూర్ నుంచి మరో రైలు మారాల్సి రావడంతో వృద్ధులు, మహిళలు ప్రయాణాన్ని విరమించుకోవాల్సి వచ్చేదని విచారం వ్యక్తం చేశారు. దీనికి చెక్ పట్టేలా విశాఖ - వారణాసి ని అనుసంధానం చేస్తూ రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్, తూర్పుకోస్తా రైల్వే జోనల్, డివిజన్ సమావేశాల్లో భేటీ అయి డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైల్వేశాఖ స్పందించి, రైలు నడిపేందుకు ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రైలు సేవలతో ఇరు ప్రాంతాల మధ్య ఆధ్యాత్మిక, పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే... రానున్న రోజుల్లో వారంలో ప్రతి రోజూ నడిచేలా రైల్వేశాఖ చొరవ చూపాలని కోరారు.

**వారంలో రెండు రోజులు..**

ప్రస్తుతం సంబలపూర్ - వారణాసి మధ్య నడుస్తున్న (18311 / 18312) రైలు ఇకపై విశాఖపట్నం నుంచి ప్రారంభం కానున్నదని ఎంపీ రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. విశాఖపట్నంలో ప్రతి బుధ, ఆదివారాల్లో ఉదయం 4.10 గంటలకు, వారణాసిలో సోమ, గురువారాల్లో మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరనుందని తెలిపారు. 28 గంటల్లో నేరుగా గమ్యాన్ని చేరుకునే ఈ రైలు అందుబాటులోకి రావడంతో ఎంతో సమయం, డబ్బు కూడా ఆదా అవుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖపట్నం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ మీదుగా సంబలపూర్, వారణాసి చేరుకునే ఈ రైలును ఉత్తరాంధ్ర ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



**విజయనగరం:** ప్రజారోగ్యమే పరమావధిగా, ఇంటింటికీ వైద్య సేవలను అందించేందుకు ఉద్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన వ్యక్తమయ్యింది. మెంటాడ మండలం పిట్టాడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పైలట్ ప్రాజెక్టుగా మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి 502 మంది రోగులు హాజరయ్యారు. వైద్య పరీక్షలను చేయించుకొని, మందులు తీసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పిట్టాడ వానిజ, కారుమామిడివలస, రాయవలస, మిర్తివలస తదితర గ్రామాల్లో ఇంటింటి సర్వేతోపాటు విస్తృత ప్రచారం చేసి, రోగులు శిబిరానికి హాజరయ్యేందుకు వీలుగా వాహన సదుపాయం కూడా కల్పించారు. వారి రోగ లక్షణాలను బట్టి ముందే కేస్ షీట్‌లను తయారుచేసి ఇచ్చారు. మరికొందరికి శిబిరం వద్ద కూడా కేస్ షీట్‌లు అందించారు. వైద్య శిబిరం వద్ద స్థానిక పిహెచ్‌సి డాక్టర్ ఎం.శృతితో, చల్లపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజనా రాణితో పాటు మరో ఆరుగురు స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచారు. ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శోభాదేవి, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ గౌతమ్, డాక్టర్ సునీల్‌కుమార్, శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ సౌమిత్, ఇఎన్‌టి నిపుణులు డాక్టర్ రామకృష్ణరాజు, ఎస్‌పిఎం డాక్టర్ టి.కావ్యశ్రీ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లలకు డిసిహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీ శంకర్ వైద్య పరీక్షలు చేశారు. అలాగే ఈశిబిరంలో కంటి చర్మవ్యాధి పరీక్షలను కూడా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శిబిరంలో 14 రకాల పరీక్షలను నిర్వహించారు. దాదాపు 105 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సాధారణ రోగులతోపాటుగా గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, పోషకాహారాన్ని అందించారు.

**శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. పిట్టాడలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. వైద్యులు, రోగులతో మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. ప్రసూతి వైద్య నిపుణులు సేవలందించే గదిలో ఏకాంతాన్ని కల్పించాలని సూచించారు. తనిఖీలు నిర్వహించే గదుల్లో తగిన గాలి, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. రోగులు ఇబ్బంది పడకుండా చూడాలని, కూర్చునేందుకు కుర్చీలు, మంచినీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మందులిచ్చే కౌంటర్ దగ్గర రద్దీ లేకుండా చూడాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని, ఇక్కడి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన శిబిరాలను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు.

**13 మంది క్లాప్ మిత్రాలకు సన్మానం:** గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం కోసం ఉత్తమ సేవలందిస్తున్న 13 మంది క్లాప్ మిత్రాలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సన్మానించారు. మెంటాడకు చెందిన క్లాప్ మిత్రాలు 5గురు, పిట్టాడ నుంచి 4గురు, లోతుగెడ్డ నుంచి ఇద్దరు, కైలాంకు చెందిన ఇద్దరు క్లాప్ మిత్రలను దుశ్శాలువలతో కలెక్టర్ సన్మానించారు. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 02 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా క్లాప్ మిత్రాలను సన్మానించారు. అనంతరం వీరికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, డిపిఓ నిర్మలాదేవి, బొబ్బిలి ఆర్‌డిఓ శేషశైలజ, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్రావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు, 108 జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు, ఎంపిపి రెడ్డి సన్యాశినాయుడు, తాశిల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ త్రివిక్రమరావు, సిడిపిఓ నాగమణి, సర్పంచ్ కె. నాయుడుబాబు, సీనియర్ నాయకులు రెడ్డి రాజప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గజపతినగరంలో జగనన్నకు చెబుదాం వినతుల స్వీకరణ

**విజయనగరం:** మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గజపతినగరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. అక్కడి మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జిల్లాస్థాయి అధికారులంతా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. జిల్లా అధికారులు పాల్గొంటున్నందున ఆ ప్రాంత ప్రజలు తమ సమీప మండల కేంద్రంలోనే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకొనే అవకాశం వుంటుందని అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధికారులతో పాటు అన్ని శాఖల మండల అధికారులు ఈ వినతుల స్వీకరణ కార్యక్రమానికి హాజరై వినతులను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లి ఫిర్యాదులు, వినతులు ఇవ్వాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రాల్లోనే ప్రజా సమస్యల పరిష్కారం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## కష్టాల్లో ఉన్న మనిషిని ఆదుకోవడమే మానవత్వం




**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చీడికాడ మంగళాపురం గ్రామానికి చెందిన రోజువారీ కూలీ పని చేసుకునే అప్పలబత్తుల లక్ష్మి యాక్సిడెంట్ అయ్యి మంచాన పడ్డారు. కుటుంబ పోషణ హస్పిటల్ ఖర్చులకై ఇబ్బంది పడుతున్నారు. ఇది తెలుసుకోని స్నేహంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ సభ్యులు బుధవారం ఆవిడని పరామర్శించి

10, 000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సంధర్భంగా సంస్థ ప్రతినిధులు పెంకె శివ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం అందించడమే తమ సంస్థ లక్ష్యం అని తెలపడం జరిగింది.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆద్వర్యంలో ఆయుష్మాన్ హార్ట్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఉచిత గుండె పరీక్ష వైద్యశిబిరం విజయవతం అయ్యింది. ఏయూ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పెద్దసంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారు. ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ గరికపాటి మహేష్ ఆధ్యర్యంలో నిపుణులైన వైద్యసిబ్బంది ఏయూ ఉద్యోగులకు రక్తపరీక్షలు, ఈసిజి, ఎకో, బిపి పరీక్షలు నిర్వహించి వైద్యులు అవసరమైన చికిత్స విధనాలు, సూచనలు అందించారు. కార్యక్రమాన్ని అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ సమన్వయం చేసారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయిన మంచాల ఏపి ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చీడికాడ మండలం మంచాల ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఇక్కడ జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన ఏడుగురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి చెప్పారు. త్వరలో జరుగు జిల్లా స్థాయి ఉంటారని పేర్కొన్నారు.

## ఉత్తీర్ణతకోసం విద్యార్థులను దత్తత తీసుకోవాలి



**విజయనగరం:** పదోతరగతి విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు దత్తత తీసుకొని, వారిని బాగా చదివించి టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులు చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ప్రతీ ఉపాధ్యాయుడు కనీసం ఐదుగురు విద్యార్థులను దత్తత తీసుకొని, వారి ఉత్తీర్ణతకు కృషి చేయాలని సూచించారు. మెంటాడ మండలం జిటి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ నాగలక్ష్మి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా రుచిని పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి, ఉపాధ్యాయుల బోధనా పద్ధతిపై ఆరా తీశారు. లెసన్ ప్లాన్‌ను పరిశీలించారు. రక్తహీనత ఉన్న విద్యార్థుల గురించి ఆరా తీశారు. ఐరన్ మాత్రలను తప్పనిసరిగా వాడాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎంతో అవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని సూచించారు. వారి ధ్యాస అంతా చదువువైపు మరలించాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు తగిన కార్యాచరణను అమలు చేయాలన్నారు. దీనికోసం దత్తత తరహాలో ఐదుగురు విద్యార్థుల బాధ్యతను ఒక ఉపాధ్యాయుడికి అప్పగించి, వారిని చదివించి, ఉత్తీర్ణులు చేసే బాధ్యత అప్పగించాలని ఎంఇఓలు, హెచ్ఎంకు కలెక్టర్ సూచించారు.

# చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి రుణాలు వేగవంతం

## బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా యంత్రాంగం ప్రతిపాదించిన చిన్న పరిశ్రమలు స్వయం ఉపాధి వర్గాలకు మంజూరు చేసే రుణాలను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డిసిసి (డిస్ట్రిక్ట్ కన్సల్టేషన్ కమిటీ), డి ఎల్ ఆర్ సి (డిస్టిక్ లెవెల్ రివ్యూ కమిటీ) సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే బ్యాంకుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో స్వయం ఉపాధి పథకాల వారికి, సూక్ష్మ పరిశ్రమల నిర్వహించే యువతకు రుణ మంజూరు వేగంగా చేయాలన్నారు. కొన్ని బ్యాంకుల రుణాల తిరస్కరణ సమంజసం గా లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా జిల్లాలో స్వయం సహాయక సంఘాల రుణాలను కొన్ని బ్యాంకులు జాప్యం చేస్తున్నట్లు తెలియ వచ్చిందన్నారు. సాంకేతికమైన లేదా డాక్యుమెంటరీ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సరిదిద్దవచ్చని చెప్పారు. సూక్ష్మ పరిశ్రమలు ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని, స్వయం ఉపాధి రుణాల మూలంగా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని గమనించాలన్నారు. అనంతరం 2023-2024 ఆర్థిక సంవత్సర క్రెడిట్ ప్లాన్ లక్ష్యాల పైన సమీక్షించారు. బ్యాంకు లింకేజీ రుణాలు, జగనన్న తోడు పీఎం స్వనిధి టిడ్కో గృహాల నిర్మాణం ఫుడ్ ప్రాసెసింగ్ నాబార్డు పథకాలు మొదలైన వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, ఏజిఎం ఆర్కే హనుమకుమారి, ఖాది సహాయ సంచాలకులు వి.పద్మ, పిడి డిఆర్డిఏ బి.లక్ష్మీపతి, మెప్మా పిడి సరోజిని, మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్, ఉద్యానవన శాఖాధికారి ప్రభాకర్ రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ప్రసాద్ రావు, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ 'విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ' గౌరవాధ్యక్షులు జి. జనార్ధన రావు, కె. రాఘవేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. 'విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ' (వీఏడబ్ల్యూహెచ్ఎస్) సర్వసభ్య సమావేశం ఆశీల్ మెట్ట వద్ద ఉన్న కేపీ పాల్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. 2006 నుంచి 2023 వరకూ ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులతో పాటూ వర్కింగ్ జర్నలిస్ట్స్ లందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుకులెదుర్కొంటూ మీడియా రంగంలో రాణిస్తున్నారని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు డిమాండ్ ను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొసైటీ అధ్యక్షులు బి. రవి కాంత్, కార్యదర్శి యెర్రా శ్రీనివాస్ సారథ్యంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు 300మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. సుమారు 18ఏళ్లగా విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టులకిచ్చిన హామీల్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో జర్నలిస్టులకు స్థల కేటాయింపుపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీ నుంచి మూడ్రోజుల పాటు సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. జర్నలిస్టులంతా ఐకమత్యంతో తమ న్యాయ బద్ధమైన ఇళ్ళ స్థలాల కేటాయింపు డిమాండ్ నెరవేర్చుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సొసైటీ సలహాదారు పి.సత్యనారాయణ, ధవళేశ్వరపు రవి కుమార్, నిష్టల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పి. రామకృష్ణ, జె.రవి చంద్ర, కె. పరశు రాం, మురళీ కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు ఎస్. అనూరాధ, ఎం.చిట్టిబాబు, బందరు శివ ప్రసాద్, పి.శ్రీనివాస రావు, యు.వి.భాస్కర రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పీఏ రావు, బొప్పన రమేశ్, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు ఆనంద్, రామకృష్ణ, కీర్తన్, ఎస్‌కేబీ కుమార్, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఎస్సై అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్. హరికృష్ణ పర్యవేక్షణలో ఎస్.ఎల్.పి. ఆర్.బి, వారి ఆధ్వర్యంలో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్సై (సివిల్) పురుషులు, మహిళలు, ఎస్.సీ.టీ ఎస్సై (ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్) పురుషులకు పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా విశాఖపట్నం జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్షలో అర్హత సాధించిన వారికి ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించిన దేహదారుడ్య (ఫిజికల్ మెజర్మెంట్ & ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఫిజికల్ మెజర్మెంట్&ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే చివరి ప్రధాన వ్రాత పరీక్షలకు హాజరవుతారు.ఈ సంధర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ, ఈ దేహదారుడ్య పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం పంచుకున్న పోలీసు అధికారులను , మినిస్టీరియల్ సిబ్బందిని అభినందించారు.

ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీలు, డిస్పీలు,సిఐలు, ఎస్సైలు , ఆర్ఎస్ఐలు, శ్రీకాకుళం ఏవో గోపీనాథ్, రేంజ్ పోలీస్ కార్యాలయ మేనేజర్ సూర్యారావు మరియు ఇతర మినిస్టీరియల్ సిబ్బంది హాజరయ్యారు.

# ఏపీ యు డబ్ల్యూ జే అనకాపల్లి నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి గా కోరాడ




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో సీనియర్ పాత్రికేయులు జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ కోరాడ చంద్రరావు నూతన అనకాపల్లి జిల్లా కార్యవర్గ ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది.అనకాపల్లిలో ఈరోజు జరిగిన అనకాపల్లి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏపీ యుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గా పెంటకోట జోగినాయుడు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఎస్పీ మురళీకృష్ణ ఎంపీ సత్యవతమ్మ దాడి రత్నాకర్ ముత్యాల సతీష్ జోగి నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రాంబాబు ఐ జె యూ సోమ సుందర్ సమక్షంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమితులైన కోరాడ చంద్రరావు కు నక్కపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ మిగతా పాత్రికేయులు బి వి సత్యనారాయణ పెంటయ్య మురళీకృష్ణ రమణాచార్యులు కృష్ణ పాము సత్యనారాయణ శ్రీను వెంకటేష్ కుమార్ లు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హృదయ దినోత్సవం - పోషకాహార సప్లిమెంట్లతో మీ గుండె ఆరోగ్యాన్ని నియంత్రించుకోండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా, పెరుగుతున్న హృదయ సంబంధ వ్యాధుల సవాళ్ల గురించి భారతదేశం లో అవగాహన పెంచడం చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా నిశ్చల జీవనశైలి, పొగాకు, ఆహార విధానాల్లో మార్పులు మరియు సకాలంలో రోగనిర్ధారణ లేకపోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల సమస్యలు పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు ( హార్ట్ ఎటాక్) కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశం లోనే సంభవిస్తున్నాయి.

వయస్సు, లింగం మరియు జన్యు పరమైన అంశాలతో సహా గుండె జబ్బులకు అనేక ప్రమాద కారకాలు ఉన్నప్పటికీ, ప్రజలు తమకు ఎదురయ్యే ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి అనేక చర్యలు తీసుకోవచ్చు, వీటిలో చురుకైన జీవనశైలిని నిర్వహించడం, ఆహార ఎంపికలు జాగ్రత్తగా చేసుకోవటం మరియు పోషక సప్లిమెంట్ల వైపు చూడటం వంటివి వున్నాయి.

ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పాటు అందించటానికి పోషకాహార సప్లిమెంట్ల యొక్క అవశ్యకత గురించి హెర్బాలైఫ్ చీఫ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఆఫీసర్ డాక్టర్ కెంట్ బ్రాడ్లీ మాట్లాడుతూ , "ఆరోగ్యకరమైన ఆహారం మొత్తం వాస్కులర్ ఆరోగ్యానికి పునాది.

## ఏపీ యు డబ్ల్యూ జే జిల్లా కార్యవర్గ సభ్యునిగా జి.వి.ఆర్-



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో సీనియర్ పాత్రికేయులు గట్టెం వెంకటరమణ అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గ సభ్యునిగా నియమించారు. అనకాపల్లిలో ఈరోజు జరిగిన అనకాపల్లి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏపీ యుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ఆధ్వర్యంలో రమణను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఎస్పీ మురళీకృష్ణ ఎంపీ సత్యవతమ్మ దాడి రత్నాకర్ ముత్యాల సతీష్ జోగి నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి సుందర్ స్వామి పి జోగినాయుడు సమక్షంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ కోరాడ చంద్రరావు నక్కపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ మిగతా పాత్రికేయులు బి వి సత్యనారాయణ పెంటయ్య మురళీకృష్ణ రమణాచార్యులు కృష్ణ పాము సత్యనారాయణ శ్రీను వెంకటేష్ కుమార్ రమణను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టుతో మదనపడుతూ మృతి చెందిన తెలుగుదేశం నేత

## రమణ పాడె మోసిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త నందమూరి తారకరామారావు అభిమాని పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి పనిచేస్తున్న పెంటకోట వెంకటరమణ (అలియస్)ఎమ్మెల్యే రమణ 72 సంవత్సరాలు ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య,కుమార్తె,ఇద్దరు కుమారులు, ఉన్నారు. జగన్ ప్రభుత్వం తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపిందనిగత 15 రోజులుగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మానసికంగా ఆందోళన చెందడంతో కుటుంబ సభ్యులు అందరూ చంద్రబాబు నాయుడు త్వరగా వచ్చేస్తారు బెంగ పెట్టుకోవద్దు బాగా ఉండమని ధైర్యం చెప్పినప్పటికీ బాబు రావాలి ఈ రాష్ట్రం బాగుండాలని ఆందోళనతో బెంగతో తెల్లవారితే మంగళవారం హఠాత్ మరణం చెందారని జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పార్టీ సభ్యులందరికీ వివరించారు. ఈరోజు ఉదయం వారు స్వగృహమునకు వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండాను శరీరంపై వేసి వెంకటరమణ కు ఘనమైన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ ధైర్య పడద్దని పార్టీ రాష్ట్ర నాయకులకు తెలియజేయడం జరుగుతుందని మీకు మేము అండగా ఉంటామని నాగ జగదీష్ తెలియజేశారు.అనంతరం స్మశానవాకిటికి భౌతిక దేహాన్ని ఊరేగింపుగా సన్నాహాలు చేస్తుండగా నాగ జగదీష్ రమణ సేవలను గుర్తించి పాడిని పట్టుకొని పురవీధులలో ఊరేగించారు. రమణ పాత 21 వ వార్డుకి సుదీర్ఘకాలం కార్యదర్శిగా పనిచేశారని అలాగే 2013లో రింగ్ రోడ్డు జంక్షన్ లో పార్టీ కార్యాలయం బాధ్యతలు చూశారని పార్టీ పట్ల విధేయత నిబద్ధత ఏ కార్యక్రమం నిర్వహించిన తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం పూర్తిగా అయిన తర్వాత జెండాలు అందరి దగ్గర నుండి తీసుకొని జాగ్రత్త పెట్టేవారు అంత బాధ్యతగా ఉండే వ్యక్తి మన మధ్యనే లేకపోవడం పార్టీకి తీరని లోటు అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పివి రమణ కొణతాల జగ్గారావు నాయుడు బుద్ధ శ్రీనివాసరావు మల్ల గణేష్ చదరం శివ అప్పారావు సూరిశెట్టి నూక శివ అప్పారావు పోలమరశెట్టి వేణు కోరుకొండ అప్పారావు పిలా సూరిబాబు బుద్ధ లక్ష్మీ అప్పారావు పెంటకోట వెంకటరమణ కర్రి మల్లేశ్వర రావు విల్లూరి రమణబాబు బుద్ధ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన సీనియర్ జర్నలిస్ట్ గోవింద



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీనియర్ జర్నలిస్ట్ గంటా గోవింద సోమవారం జనసేనపార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు కండువా వేసి పార్టీలోకి గోవిందను సాధరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు స్థానిక లక్ష్మీదేవి పేటకు చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు జాన శివ, దేశెట్టి పవన్ , జానా సూర్య తేజ, బుద్ధ అనిల్ సాయి, గంట అయ్యప్ప, కరుబోతు సన్యాసిరావు,గొంప మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటీయుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల మానవహారం




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం నాడు ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ పాల్గొని యలమంచిలి మున్సిపల్ కార్యాలయం వద్ద మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరానికి రాష్ట్ర సంఘాల ఈ నెల 21 నుండి 27 వరకు నిరసనలు తెలపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మానవహారం చేపట్టామన్నారు.మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ తదితర కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేసి, వారికి కనీస వేతనంగా రూ. 26,000 చెల్లించాలని, తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల హామీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ లో మత్స్యకారులకు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరుకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అదనంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

విశాఖ పర్యటన సందర్భంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత్స్యకారులతో కేంద్రమంత్రి సమావేశం అయ్యారు. మత్స్యకార సంఘాల ప్రతినిధులు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదార్లతో సమావేశమైన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం, ప్రదాని నరేంద్ర మోడీ మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని కేంద్రమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. మత్స్యకారులతో త్వరలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యల పరష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. విశాఖ లో మెరైన్ మ్యూజియంను కేంద్రమంత్రి ప్రారంభించారు.

కేంద్ర మంత్రి తో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, మత్స్యకార నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

నగరంలో అంతకు ముందు జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ రూపాయల మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ కు నివాళులు అర్పించి ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రధాన ఆశయాలలో ఒకటైన అంత్యోదయ సాధనకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కట్టుబడి ఉందని అన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన ఎంపీపీ సూరిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని మామిడిపాలెం గ్రామ సచివాలయం దగ్గర ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష పైలట్ ప్రాజెక్టు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా ప్రజలకి ఆరోగ్యపరంగా ఉన్న సేవలు అన్నింటికీ స్పెషలిస్ట్ వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉండి ప్రతి ఒక్కరి ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకొని పరీక్షలు చేసి ఎటువంటి ఇబ్బందులు ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్య చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ ప్రాంత ప్రజల తరఫున చేయగా ధన్యవాదాలుతెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆరోగ్యం సర్వే ఆ యొక్క డేటా అంతా సేకరించి భవిష్యత్తులో వాళ్ళకి ఏ రకంగా అనారోగ్య సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు.అలాగే అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ అంగన్వాడి స్టాల్స్ ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ , ఎంపీడీవో, ఎంఈఓ, స్పెషలిస్ట్ డాక్టర్లు, సిడిపిఓ సంబంధిత అధికారులు, వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు సేనాపతి హరికృష్ణ ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు గ్రామ సర్పంచ్ పూడి పరదేశి నాయుడు మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, వాలంటీర్స్ ,హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి ఎస్టీ ల సంక్షేమ పథకాలు అందించేందుకు బీజేపీ కృషి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ లకు సంక్షేమ పథకాలను అందించేందు బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక అన్నారు, మంగళవారం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం నక్కలపుట్‌లో పదిహేను రోజుల సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నక్కలపుట్ గ్రామం ఎస్సి కాలనిలో ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక అధ్వర్యంలో బస్తీ సంపర్క చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలని పెద్దలను, యువకులను, మహిళలను కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కరోనా సోకిన వారికి కోవిడ్ టీకా ఉచితంగా ఇవ్వడం జరిగింది అని అదే విధంగా కరోనా జాతీయ విపత్తు పరిగినించి అందరి ఉచితంగా 5 కేజీ ల బియ్యం ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని వివరించారు, డా ,,బి అర్ అంబెడ్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన ఓటు హక్కును ప్రతీ ఎస్సీ బస్తీలో ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు, అట్టడుగు వారికి బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలు లబ్ధిదారులకు అందించేందుకు జన్ ధన్ బ్యాంకు ఖాతాలు ప్రతీ ఒక్కరూ కి ఇవ్వడం ద్వారా ప్రతీ ఒక్కరూ కి నేరుగా పథకాలు చేరటానికి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని ,ఆయన తెలిపారు, అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణా రావు మాట్లాడుతూ ఎస్సి లకు బీజేపీ అండగా ఎప్పుడూ ఉంటుంది అని సమస్యలు పరిష్కరించే దిశ గా తాము ఎస్సి లకు ఉంటామని ,కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు కాకుండా ఎస్సి బస్తీ ల లో ప్రజలు సమస్యలు పరిష్కరించాలని నరేంద్రమోదీ సూచించారు అందుకే ఎస్సి బస్తీ లలో తాము పర్యటన లు చేస్తున్నామని ఎస్సి ల బీజేపీ భరోసా ఇస్తున్నదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సేవా పక్వడా జిల్లా ఇంచార్జి సల్లా రామకృష్ణ, కాలనీ మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక



# ఉపమాక లో ఘనంగా జరిగిన మృగ వేట

## గజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు దాతలు సహకారంతో జరుగుతున్న నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సాయంత్రం స్వామివారి మృగవేట కార్యక్రమం ఘనంగా జరిగింది.

దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలహరణలు పూర్తి చేశారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పములు తీర్థ గోష్టి ప్రసాదు వినియోగం జరిగింది.సాయంకాలం ఆరాధనలో భాగంగా విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హెూమాలు నిర్వహించిన తర్వాత శ్రీ సుదర్శన్ పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు.అనంతరం విశేష ఉత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గజ వాహనంపై అధిష్టింప చేసి బందురు సరస్సు (పుష్కరిణి) వద్దగల లంక వారి మండపం వద్దకు తీసుకుని వెళ్లి అక్కడ ముందు గా విష్వక్సేన పూజ పుణ్యాహవాచనము ధనుర్ధానములకు విశేష పూజలు నిర్వహించారు. తర్వాత నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి నిర్వహించారు. అనంతరం గ్రామ తిరువీధి సేవ జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి మీడియా ప్రోత్సాహం అవసరం






**అనకాపల్లి/నక్కపల్లి (విశాఖ సమాచారమ్):** సమాజాభివృద్ధికి పత్రికలు టీవీలు ఇతర సామాజిక మాధ్యమాలు తగిన ప్రోత్సాహం అందిస్తుండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ లో నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అర్హులందరికీ చేరవేసేందుకు దర్పణంలా పనిచేయాలన్నారు. వివిధ పత్రికలలో ప్రచురించే అంశాలు జిల్లా యంత్రాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. అధికారుల దృష్టికి రాని ఎన్నో విషయాలను పత్రికలు టీవీల ద్వారా తెలుసుకుంటున్నా మన్నారు. పత్రికా సమాచారాన్ని బట్టి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే సమాజంలో ఉన్న మంచి చెడులను నిష్పక్షపాత దృక్పథంతో బేరీజు వేసి ప్రచురణ, ప్రసారాలు చేయాలన్నారు. కొన్ని దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉంటాయన్నారు. ఐనప్పటికీ సమాజానికి మీడియా చేస్తున్న సేవలు కొనియాడదగినవేనని చెప్పారు. ప్రభుత్వం మండల స్థాయిలో చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం విజయవంతం కావడానికి మీడియా సహకారం మరువలేమన్నారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ పత్రికలు ప్రసారమాధ్యమాలు సమాజాభివృద్ధికి తోడ్పడుతూ అందరికీ మార్గదర్శకంగా దిశా నిర్దేశం చేయాలని చెప్పారు. సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి మంచిని ప్రోత్సహించాలన్నారు. సమాజానికి పాత్రికేయుల అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యలను తప్పులను ఎత్తి చూపడమే కాకుండా జరిగిన అభివృద్ధిని, ఫలితాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మీడియా వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ విధి నిర్వహణలో టీవీలో పత్రికలతో పాటు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని తెలిపారు. పాత్రికేయులకు ముఖ్యంగా అన్ని రంగాలలో విషయ పరిజ్ఞానం అవసరమన్నారు.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు మాట్లాడుతూ పత్రికా, టీవీ విలేకరులు, ఫోటో జర్నలిస్టులను పత్రికా యాజమాన్యంతో పోల్చి చూడకూడదన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలన్నారు. మీడియా ప్రతినిధులు యాజమాన్యానికి లోబడి పని చేయరాదన్నారు. ఐజేయు ఉపాధ్యక్షులు డి. సోమసుందర్రావు మాట్లాడుతూ విలేకరుల హక్కులు పరిరక్షించేందుకు సంక్షేమం కొరకు జర్నలిస్ట్ యూనియన్లు త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్నాయన్నారు. అక్టోబరు 2 వ తేదీన "సేవ్ జర్నలిస్ట్ డే" పాటించాలని పిలుపునిచ్చిందన్నారు. సామాజిక మాధ్యమాలు వచ్చిన తరువాత వార్తల స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోతూ వస్తున్నాయన్నారు. జర్నలిస్టుల వార్తలకు ప్రముఖ పత్రికలలో స్థలాభావం, చిన్న పత్రికలకు ఎక్కువ సర్క్యులేషన్ లేకపోవడంతో వారు సామాజిక మాధ్యమాన్ని ఆశ్రయించక తప్పడం లేదన్నారు. విలేకరులకు విషయ పరిజ్ఞానం విమర్శ దార్శనికత ముఖ్యమన్నారు. పత్రికలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు యాజమాన్యాలు "ప్రకటనల పత్రిక"లు గా మారడం మనం చూస్తున్నామన్నారు. ప్రభుత్వాలు పాత్రికేయ సంఘాలపై ఆంక్షలు, నిర్బంధాలు పెట్టడం సరికాదని, దీనిపై పాత్రికేయులు దృష్టి సారించాలన్నారు. పాత్రికేయులకు సంక్షేమ కార్యక్రమాలు ఉన్నా ఆచరణ కరువైందన్నారు. పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు పరిశీలనకు సంఘం ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో దాడి విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్, రాష్ట్ర సాంస్కృతిక కళల కమిషన్ క్రియేటివ్ చైర్మన్ ఎల్.జోగి నాయుడు, ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల రాజేష్, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు ఏపీ ఈఎంజేఏ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు సిహెచ్.బి.ఎల్. స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జోగి నాయుడు అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676